
సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 8 డిసెంబర్ 2024 పేజీలు 11


## జనవరి వరకు

# ఎస్టీపీలు పూర్తి కావాలి

### ఎస్టీపీ ప్రాజెక్టులను సమీక్షించిన ఎండీ అశోక్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): రానున్న జనవరి నాటికి కచ్చితంగా సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ల(ఎస్టీపీ) ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని నిర్మాణ సంస్థలను జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ఎస్టీపీలను శనివారం ఎస్టీపీ విభాగ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో జలమండలి ప్రధాన కార్యాలయంలో సమీక్ష



నిర్వహించారు. ఎస్టీపీల నిర్మాణానికి సరిపడా కార్మికులు లేకుండా పనులు ఆలస్యం చేస్తున్న నిర్మాణ సంస్థపై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అసంతృాఎప్తి వ్యక్తం చేశారు. సరిపడా కార్మికులను ఈ ఎస్టీపీల నిర్మాణానికి కేటాయించాలని సదరు నిర్మాణ సంస్థను ఎండీ ఆదేశించారు. వివిధ దశల్లో పనులు పూర్తి చేయడానికి నిర్దేశించుకున్న గడువులోగా మిగతా 2లో

## శ్రీభాగ్యలక్ష్మి దేవాలయంలో

# ప్రత్యేక పూజలు

### నిర్వహించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కాంగ్రెస్ పార్టీ అధికారంలోకివచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా చార్మినార్ లోని చారిత్రాత్మకమైన శ్రీ భాగ్యలక్ష్మి దేవాలయంలో శనివారం రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్కుమార్ యాదవ్, ఏమ్మెల్యే దానం నాగేందర్ల తోకల్సి అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ చార్మినార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్ఛార్జీ కె.వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యూబీ నిర్మాణానికి చర్యలు

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ లో ఆర్ యూబీ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం గౌతంనగర్ డివిజన్ కు చెందిన వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులు, ఎమ్మెల్యేని కలిసి ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ..గౌతంనగర్ రైల్వే గేటు వద్ద అనునిత్యం గేటు వేస్తుండటంతో వాహన దారులు, ప్రజల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడుతుందన్నారు. మిగతా 2లో

## అబద్ధాలతో ఎంత కాలం

# పాలన సాగిస్తారు

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాగంటి గోపీనాథ్



రహ్మత్నగర్. మేజర్ న్యూస్... అబద్దాలతో కాలం గడుపుతూ, ప్రజలను మోసం చేస్తు కాంగ్రేస్ ప్రభుత్వం ఎంత కాలం పాలన సాగిస్తుందని బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష్యులు ,జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలో భాగంగా డివిజన్కు మిగతా 2లో

### ఓ సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన

# ఎమ్మెల్యే శంకరయ్య క్షమాపణ చెప్పాలి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వెలమ కులస్తులపై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కూకట్ పల్లిలో వెలమ కులానికి చెందిన నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు,కంచనపల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకరయ్య దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహిం చారు. అనంతరం వీర్లపల్లి శంకర య్య పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌కు విన్నవిం చుకున్నారు. కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఎమ్మెల్యే శంకరయ్య పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ ఒక ఎమ్మెల్యేగా నియోజ కవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఒక కులంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. సామా జిక వర్గానికి అవమానిస్తూ మాట్లా డిన ఎమ్మెల్యే బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఆనందరావు, ఎర్రబెల్లి వాసుదేవరావు, ఉదయ్, సోమేశ్వరరావు, ప్రభాకర్ రావు, రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ బకాయి బిల్లులను చెల్లించి, గృహజ్యోతి కింద ఉచిత కరెంట్‌ను

# సద్వినియోగం చేసుకోవాలి : డి.ఈ. మహ్మద్ ఫర్హత్ అలీ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి పథకంకింద రాష్ట్ర ప్రజలకు రెండు వందల యూనిట్ల లోపు విద్యుత్‌ను వాడుతున్న విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా కరెంట్‌ను అందజేస్తున్న నేపథ్యంలో,ఉచితంగా కరెంట్‌ను పొందాలంటే అందుకు పాత బకాయి డబ్బులను పూర్తిగా చెల్లించి,ఏమాత్రం విద్యుత్ బిల్లులు పెండింగ్‌లో లేకుంటేనే, ఉచిత కరెంట్‌ను పొందవచ్చని,విద్యుత్ వినియోగదారులందరు వెంటనే గృహజ్యోతి పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని బేగంబజార్ డివిజన్ డివిజనల్ ఇంజినీర్ మహ్మద్ ఫర్హత్‌అలీ విద్యుత్ వినియోగదారులను కోరారు. శనివారం గోషామహల్ ఫీల్‌ఖానా చౌరస్తాలోగల డివిజనల్ కార్యాలయంలో విలేకరులతో డి.ఈ. ఫర్హత్‌అలీ మాట్లాడుతూ గృహ జ్యోతి పథకంవల్ల,విద్యుత్ వినియోగదారులు 200 యూనిట్లలోపు కరెంట్‌ను ఉచితంగా పొందేందుకు ఎంతో వీలుకలుగుతుందని,ఈవిషయాన్ని విద్యుత్ డివిజన్‌లోని ప్రజలందరు గమనించాలని,చాలా మంది విద్యుత్ వినియోగదారులు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నాము,ఇక తమకు ప్రతి నెల ఉచితంగానే 200 యూనిట్లలోపు విద్యుత్‌ను ఉచితంగా పొందవచ్చనే ఆలోచనలో ఉన్నారని,ఆదిశగా ఏవరుకూడా ఆలోచించవ ద్దని, ఈ పథకంలో ఉచిత కరెంట్‌ను పొందాలంటే, ముందుగా పాత పెండింగ్ బిల్లును పూర్తిగా కడితేనే, గృహజ్యోతి పథకం వర్తిస్తుందన్నారు. బేగంబజార్ డివిజన్ పరిధిలో మొత్తం



46వేలవరకు విద్యుత్ వినియోగదారులు గృహజ్యోతి పథకంకోసం దరఖాస్తు చేసుకున్నారని,వాటిలో ఇప్పటికే తమ అధికార సిబ్బందిఅంతాకల్సి 21,556 మంది విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా కరెంట్‌ను పొందుతున్నారని, వీరందరికి జీరో బిల్లు వస్తుందని ఆయన గుర్తుచేశారు. గృహజ్యోతి పథకంలో దరఖాస్తు చేసుకున్న వారందరు,తప్పని సరిగ్గా తమ విద్యుత్ మీటర్లమీదనున్న పాత బకాయి బిల్లులను పూర్తిగా తమ సంబంధిత విద్యుత్ సెక్షన్ కార్యాలయంలోగాని, మీటర్ రీడర్లనుగాని సంప్రదించి, విద్యుత్ బకాయి బిల్లు డబ్బులను అందజేసి, రసీదును పొందితే, బిల్లు కట్టిన మరుసటి నెలనుంచే జీవో బిల్లులు వస్తాయన్నారు. ఈ గొప్ప అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులందరు సత్వరమే గృహజ్యోతి పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుని, తగిన లబ్దిపొంది, 200 యూనిట్లలోపు ప్రతి నెల ఉచితంగా విద్యుత్ పొందవచ్చని,అందుకు వెంటనే తమ పాత బిల్లులను పూర్తిగా చెల్లించి, తమ విద్యుత్ సిబ్బందిని సహకరించాలని మహ్మద్ ఫర్హత్‌అలీ కోరారు.

# బిజెపి గుజరాత్ రాష్ట్ర అధ్యక్షుడిపై పిఎస్‌లో ఫిర్యాదు

హయత్ నగర్, మేజర్ న్యూస్: బిజెపి గుజరాత్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రకాంత్ రఘునాథ్ పాటిల్ కాలేదన్ కా కిస్సా హై రాహుల్ కా ఇస్సా హై పేరుతో బిజెపి రాహుల్ గాంధీని కించపరచడంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ గుజరాత్ యొక్క (ట్విట్టర్) ప్లాట్ఫారమ్లో విస్తృ ఎతంగా ప్రసారం చేయబడిన పోస్టర్ను సోషల్ మీడియా పోస్టు్ను చూపిస్తూ ఈ రకమైన పోస్టర్ల ద్వారా కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ యొక్క వ్యక్తిత్వాన్ని కించపరుస్తున్నారని ఆరోపించారు. ఈ పోస్టో, బిజెపి గుజరాత్ రాష్ట్ర యూనిట్, దాని రాష్ట్ర అధ్యక్షుడు చంద్రకాంత్ రఘునాథ్ పాటిల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారని అన్నారు. ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు నష్టం కలిగించే విదంగా, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారిపై దుష్ప్రచారం చేశారని అన్నారు. కాబట్టి, బి ఎన్ ఎస్, ఐటి చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద పై విషయంలో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి తదుపరి అవసరమైన



చర్యలు తీసుకోవాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంబర్పేట్ కౌన్సిలర్లు తుర్కయంజాల్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.

# జహనుమా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్



చార్మినార్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ పాతబస్తీలోని జహనుమా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం జరిగింది, ప్రదానోపాధ్యాయులు సయిద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంచార్జి రైసా బేగం, రజియాసుల్తానా, ఇజ్జతున్నిసా, కమరుద్దీన్,డా. శ్రీవాటి శ్రీనాథ్, నుస్రత్ జహా, అఫ్సాన్,హస్సన్ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆఫిస్ సబార్డినేట్ సయ్యద్ ఖలీల్ తోపాటు దాదావు 130మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ లో మటన్, చికెన్ బిర్యానీ,చికెన్ 65,నూడుల్స్, గాజర్ హల్వా, కద్దుకా కీర్, మొమోస్, చనా(గుడాలు), ఖుబాని కా మీటా, చుడువా, వక్కండి(కర్ణాటక), బేల్పూరి, గులాబ్ జామున్,చపాతీ-సబ్జి,మిర్చీ, ఫ్రూట్స్ జ్యూస్, కాఫీ, టీ, పాప్ కార్న్ తదితరములు విద్యార్థులు తయారు చేసి ఎగ్జిబిషన్ ప్రదర్శంచి-విక్రయించారు. వీటిని టీచర్లు కొనుగోలు చేసి విద్యార్థుల్లో వ్యాపార భావనను పెంపొదించేందుకు తోడ్పాటు అందించామని ప్రధానోపాధ్యాయులు సయిద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వజీద్, అబ్దుల్ బారీ, సలావుద్దీన్, సాబర్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి వరకు ఎస్టీపీలు పూర్తి కావాలి

**మొదటి పేజి తరువాయి :** పనులు పూర్తి కాకపోతే జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు. ఎస్టీపీల నిర్మాణంలోని వివిధ దశల పనులు అవకాశం ఉన్నంత వరకు సమాంతరంగా జరగాలని సూచించారు. అనుకున్న సమయానికి ఎలెక్ట్రో మెకానికల్ ఈక్విప్మెంట్ సమకూర్చుకోవాలని, ఇందుకు గానూ ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. రెండు షిఫ్టుల్లో పనులు జరగాలని సూచించారు. ఎస్టీపీల నిర్మాణంలో భద్రత విషయంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉండొద్దని పేర్కొన్నారు. కార్మికులు కచ్చితంగా భద్రతా పరికరాలను వినియోగించేలా చూడాలని చెప్పారు. ఎస్టీపీల నిర్మాణం జరుగుతున్న ప్రదేశాల్లో తగు భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**వివిధ దశలో 9 ఎస్టీపీలు...** జలమండలి ఎస్టీపీ ప్రాజెక్టుల్లో నిర్మిస్తున్న వాటిల్లో.. ఇప్పటికే 11 ఎస్టీపీలు ప్రారంభమయ్యాయి. మరో 9 ఎస్టీపీలు నిర్మాణం దశలో ఉన్నాయి. వీటిలో డిసెంబర్ లో పాలపిట్ట, వెన్నల గడ్డ ఎస్టీపీలు, జనవరిలో అంబర్ పేట్, ముల్లకత్వ చెరువు, శివాలయ నగర్, నలగండ్ల, అత్తాపూర్, రెయిన్ బో విస్తా, రామ చెరువు దగ్గర నిర్మిస్తున్న ఎస్టీపీలు ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు.

# అబద్ధాలతో ఎంత కాలం పాలన సాగిస్తారు

**మొదటి పేజి తరువాయి :** చెందిన 10 మందికి ప్రభుత్వం మంజూరు చేసిన 318500 రూపాయల విలువ గల చెక్కులను మాగంటి గోపీనాథ్ శనివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని దుయ్యబట్టారు. సంక్షేమ పథకాల దరకాస్తులు స్వీకరించారు మరచిపోయారు అలాగే మహిళలకు తలం బంగారం ఎప్పుడు అందజ ేయనున్నారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీరాంనగర్ చౌరస్తాలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు ఫయాజ్, లియాకత్‌అలీ, ఘని, బషీర్, చోటు, అరుణ్, అహ్మద్, రాకేష్ , సమద్, రఘు, విజయ్‌కిరణ్, సురెందర్, జగ్గు, వాజిద్, అర్షద్, కే.ఎన్.రెడ్డి, దనుజ, స్రవంతి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌యూబీ నిర్మాణానికి చర్యలు

**మొదటి పేజి తరువాయి :**

దశాబ్దాల కాలంగా ఇక్కడ రైలు గేటు సమస్య ఉందని ,అనునిత్యం ఇది వేస్తుండడంతో అత్యవసరమైన 108, ఫైర్ వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ఈ రైల్వే లైన్ క్రాసింగ్ దాటి ప్రతి రోజు స్థానికులు, వివిధ కళాశాలలు, పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు, వారి తల్లి దండ్రులతో పాటు ఉద్యోగస్తులు,స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఇకనైనా ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..ఈ సమస్య పై తాను, సంబంధిత రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడానని, గౌతంనగర్ లో ఆర్ యూబీ కానీ, లేదా ఆర్‌ఓబి కానీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నేత మేకల రాముయాదవ్, గౌతంనగర్ వెల్ఫేర్ అసోసియేషన్, దయానందనగర్ వెల్ఫేర్ అసోసియేషన్, మల్లికార్జున్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, భవానినగర్ వెల్ఫేర్ అసోసి యేషన్, వాణి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కిరణ్ పట్నాయక్, కందిబండ నర సింహారావు, అచ్యుతరావు, నర్సింగ్ రావు, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ కోసం చట్టాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్ర గవర్నర్ కు వినతిపత్రాన్ని అందజేసిన న్యాయవాదులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రాజ్‌భవన్‌లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు రాబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో న్యాయ వాదుల రక్షణ కోసం చట్టాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ మెమో రాండం ఎన్. రాంచందర్ రావు మాజీ ఎమ్మెల్సీ మరియు గోకుల్ రామారావు తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు మరియు కన్వీనర్ బీజేపీ లీగల్ సెల్ నేతృత్వం లోని బృందం లో బీజేపీ నగర లీగల్ సెల్ కన్వీనర్‌లు ఏ.ఎస్. భాస్కర్‌గిరి, చింతల కృష్ణ, ప్రదీప్ పీఠం, లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్లు జనార్ధన్, శ్రీనివాస్, సంజీవ్‌తో పాటు ప్రసన్న తదితరులు కలిసి సమర్పించారు. గవర్నర్ మాట్లాడుతూ న్యాయవాదుల చట్టం కోసం సానుకూలంగా స్పందించారు.

# మల్కాజిగిరిలో ఘనంగా...ప్రజాపాలన విజయోత్సవ సంబురాలు

● ఇచ్చిన హామీలు అన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంది ● త్వరలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

● -పి.ప్రమోద్ కుమార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి




మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం విజయ వంతంగా అమలు చేస్తుందని, ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ప్రజా పాలన ఇన్చార్జి పి.ప్రమోద్ కుమార్ అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు శనివారం మల్కాజిగిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సంబురాలకు ఆయన ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కటింగ్ చేసి పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు,అభివృాఎద్ధి కార్యక్ర మాలను అందించాలనే సంకల్పంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక పెను భారం మోపినా, వాటికి వడ్డీలు చెల్లిస్తూనే అభివృాఎద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకుని వెళుతుందని వెల్లడించారు. తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆరు గ్యారెంటీ లలో సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు చేస్తుందని చెప్పారు. మహిళలకు ఫ్రీ ఆర్టీసీ బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ 500లకే గ్యాస్, రైతుల కు రూ 2 లక్షల రుణమాఫీ పథకాలను విజయవంతం గా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని తెలి పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అభివృాఎద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన వారి ముంగిటకు తీసుకుని వెళుతుందన్నారు.కొత్త ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం కానుకగా సంక్రాంతి తర్వాత రైతుభరోసా, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు పథకాలు అందచేస్తుందని చెప్పారు. త్వరలో ఇందిరమ్మ ఇల్లు, గృాఎహ లక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన ప్రతి మహి ళకు నెలకు రూ 2,500 ఆర్థిక సహాయం అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధమ య్యాయని తెలిపారు. ప్రతి పక్షాల దుప్ప్రచా రాన్ని ప్రజలు నమ్మవద్దని ,అలాగే పార్టీ శ్రేణు లు కూడా ఎప్పటికప్పుడు మరింత అప్రమ త్తంగా ఉంటూ, ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారా న్ని తిప్పి కొట్టాలని ప్రమోద్ కుమార్ సూచిం చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, బీకే శ్రీనివాస్, లక్ష్మీకాంతరెడ్డి, పిట్టల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్ జిత్ గౌడ్,ఎస్ ఆర్ ప్రసాద్,పిట్టల నాగరాజు, రాందాస్ సంతోష్ ముదిరాజ్, మోతే సాయికుమార్,బాబు, సత్యనారాయ ణ, డివిజన్ ల అధ్యక్షులు పోతుల వినోద్




యాదవ్, వైనాల ప్రవీణ్, సీనియర్ నాయకు లు ఫారూఖ్, సానాది శంకర్, సయ్యద్ మబ్బు, ఫరీద్, ,ప్రభ,రోజా రమణి, శారద, సిరిగిరిరాజు, కుమార్, రామచందర్, చెన్నారెడ్డి, శ్రీరామ్, ఇస్తారి, బాలరాజుయాదవ్, ఆగమయ్య, ధర్మేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయిలో రెండవ బహుమతి సాధించిన హిమజ




హయత్ నగర్, మేజర్ న్యూస్: ఉస్మానియా యూనివర్సిటి కాంపస్ లోని లా కళాశాల విద్యార్థిని లుక్కా హిమజ ఒక దేశం ఒక ఎన్నిక అంశంపై ఆర్గ్యుమెంటేటివ్ రచన పోటీలో జాతీయ స్థాయిలో రెండవ బహుమతి సాధించారు. న్యూఢిల్లీ భారత సామాజిక శాస్త్ర పరిశోధన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక దేశం, ఒక ఎన్నిక అనే అంశంపై జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఆర్గ్యుమెంటేటివ్ రచన పోటీలో అండర్ గ్రాడ్యుయేట్ విభాగంలో రెండవ బహుమతిని గెలుచుకుంది. ఈ బహుమతిని న్యూఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ప్రముఖ అధ్యాపకులు మరియు నిపుణులు పాల్గొని యువ పతాకరత్నాలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా లుక్కా హిమజ మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని అధ్యాపక బృా ఎందానికి నేను కృాఎతజ్ఞతలు తెలువుకుంటున్నాను. ఈ గుర్తింపు నాకు మరింత ప్రేరణనిస్తుంది. రాబోయే కాలంలో భారతదేశం యొక్క రాజకీయ, సామాజిక అంశాలపై నా పరిశోధన కొనసాగించాలని అనుకొంటున్నాను అని పేర్కొన్నారు. హిమజ సాధించిన ఈ విజయం ఉస్మానియా విశ్వవిద్యాలయ సిగలో మరొక కలికి తురాయిని చేర్చినట్లు ప్రొఫెసర్లు తెలిపారు.

# ఎల్లమ్మబండలో 200 మందికి ఇచ్చిన ఇండ్ల పట్టాల బాధితులకు న్యాయం చేసి ఆదుకోవాలి : సాహిద్ ఖాన్-రామకృష్ణ

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కూకట్పల్లి మండలం ఏల్లమ్మబండ సర్వే నెం.57లో 1995లో 200 మందికి ఇచ్చిన బాధితులకు వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించి, వారికి తగిన న్యాయం చేకూర్చాలని ఆల్ ఇండియా రక్షణ సేన పార్టీ జాతీయ అధ్యక్షులు మహ్మద్ సాహిద్ ఖాన్,రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మధ్యాహ్నం లక్డికాపూల్లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి స్థానిక ఏమ్మెల్యే సహకరించకపోవడంవల్లనే ,200 మంది పట్టాదారులకు నేటికి ఇండ్ల స్థలాలు లభించలేదని,కనీసం వీరికి డబుల్బెడ్ రూమ్నైనా కేటాయించలేదని వారు వాపోయారు. టి.ఆర్.ఎస్. ప్రభుత్వ హాయంలో దళిత మహిళా మండలి ఆధ్వర్యంలో అప్పటి ప్రతిపక్ష నేత భట్టి విక్రమార్కకు




విన్నవించగా, అందుకు ఆయన స్వయంగా అసెంబ్లీలో ఇండ్ల పట్టాల స్థలాల కేటాయింపు గురించికూడ ప్రశ్నించడం జరిగిందని వారు గుర్తు చేశారు. మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ తగిన చొరవ తీసుకుని,వెంటనే 200 మంది బాధితులకు ఇండ్ల పటాలుగాని, డబుల్బెడ్ రూమ్లను ఇచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్రెడ్డి ఆదుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# హత్య కేసు నిందితుల అరెస్ట్



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ పోలీసులు హత్య కేసులో నలుగురిని అరెస్ట్ చేశారు. కేసు వివరాలు శనివారం వెల్లడించారు. ముందుగా ప్లాన్ చేసి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. హత్య చేసిన వారు కాశీరావు దగ్గరి స్నేహితులే అని చెప్పారు. స్నేహితులకు ఇచ్చిన అప్పునకు కూడా 30 శాతం ఇంట్రస్ట్ వసూల్ చేశాడని, అధిక వడ్డీ కట్టలేక హత్య చేయాలని డిసైడ్ అయ్యారు. మూడు రోజుల క్రితం సర్జికల్ బ్లేడ్ తో గొంతు కోసి కాశిరావును నిందితుడు శేఖర్ హత్య చేసి పీఎస్ లో లొంగిపోయాడు. నలుగురు హత్య చేయగా పక్క ప్రణాళిక ప్రకారం ఒక్కరు హత్య చేసినట్లు లొంగిపోయాడు. హత్య చేసిన మరో ముగ్గురు బయట ఉండి బెయిల్ తెచ్చేందుకు ప్లాన్ చేసినట్లు తెలిపారు. పోలీసుల విచారణలో అస్సలు నిజాలు బయటకు రావడంతో నలుగురుని అరెస్ట్ చేశారు. ఐతరాజు శంకర్ ,పెద్దగోని శేఖర్, పెద్దగోని సాయి, భవన సాయి ప్రసన్న కుమార్ కలిసి హత్య చేసినట్లు గుర్తించి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# 108 అంబులెన్స్ వాహనం చోరీ





హయత్ నగర్, మేజర్ న్యూస్: 108 అంబులెన్స్ వాహనం చోరీ చేసిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారి మోహన్ రెడ్డి అంబులెన్స్ డ్రైవర్గా పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్ర విధులలో ఉండగా, శనివారం తెల్లవారుజామున ఒక యాక్సిడెంట్ కేసులో కాల్ రావడంతో డ్యూటీలో ఉన్న టెక్నీషియన్ ఎల్బీనగర్ లో పేషెంట్ ను అంబులెన్స్ లో ఎక్కించుకొని హయత్ నగర్ లోని సన్ రైజ్ హాస్పిటల్ తీసుకుని వచ్చి పేషెంట్ ను హాస్పిటల్ లోపలికి తీసుకొని వెళ్లి అడ్మిట్ చేసి తిరిగి మోహన్ రెడ్డి, టెక్నీషియన్లు అంబులెన్స్ దగ్గరకు వచ్చి చూడగా 108 అంబులెన్స్ కనిపించలేదు. కావున ప్రభుత్వ 108 అంబులెన్స్ ను దొంగిలించిన గుర్తు తెలియని వ్యక్తిపై చర్యలు తీసుకోవలసినదిగా అంబులెన్స్ డ్రైవర్ రంగారీ మోహన్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



వెంగళరావునగర్, మేజర్న్యూస్: వెంకటగిరి శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ అయ్యప్పప స్వామి మహా పడిపూజ కార్యక్రమం శనివారం ఘనంగా కొనసాగింది. స్థానిక నివాసి బండారి నాగరాజు (బండారి చంద్రయ్య కుమారుడు) దంపతులు, వారి కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు 200 మంది స్వాములకు, దేవాలయానికి వచ్చిన భక్తులకు అప్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కె.సుదర్శన్రావు, ఎం.నర్సింగ్రావు, ఎ.శ్రీశైలం యాదవ్, పులిరామ్, బరిగెల జ్ఞానేశ్వర్, బడుగు సతీష్, సీకే.వేణు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్‌లపై ఆక్రమణలను తొలగించిన అధికారులు






శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ : కీలకమైన రహదారిలో ట్రాఫిక్ కు అంతరాయం కలిగించేలా ...పాదచారులకు అసౌకర్యం కలిగించేలా ఫుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన ఆక్రమణలను శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక అధికారులు శనివారం తొలగించారు ... శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు ... మసీద్ బండ నుంచి పై హోమ్ మంగళ రోడ్డులో.. సుమారు రెండు కిలోమీటర్ల మేర... ఫుట్ పాత్ ల మీద ఉన్న చిరు వ్యాపారాలను అధికారులు తొలగించారు ...ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే సహించ బోమని అధికారు లు స్పష్టం చేశారు.. ప్రతి శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ..ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తామని శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ వెంకటరమణ ,టీపీఎస్ రవీందర్ , జి షాన్ లు తెలిపారు...

# మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఫలించిన జేఏసీ నేతల చర్చలు

## తెలంగాణ ఆటో, క్యాబ్స్ డ్రైవర్స్ సంఘాల జెఎసి నాయకులు వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సుదీర్ఘ కాలంగా పెండింగులో ఉన్న ఆటో, క్యాబ్స్ డ్రైవర్ల సమస్యలను తప్పకుండా పరిష్కారించేందుకు చర్యలు తీసుకుంటామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హామీ ఇచ్చారని తెలంగాణ ఆటో, క్యాబ్స్ డ్రైవర్స్ సంఘాల జెఏసి నాయకులు తెలిపారు. శనివారం తెలంగాణ ఆటో, క్యాబ్స్ డ్రైవర్స్ సంఘాల జెఏసి కన్వీనర్ బి.వెంకటేశం (ఏఐటియూసి), జెఏసి నేతలు వి. మారయ్య (బిఆర్ వి. ప్రవీణ్ (టియుసిఐ), ఎ.సత్తిరెడ్డి (టిఎడిఎస్), ఎంఎ. సలీమ్ (యుటిఏడిడబ్ల్యూఎ), ఎండి .ఒమర్ ఖాన్, ఎం.కృష్ణ (ఏఐటియుసి)లతో కూడిన ఆటో యూనియన్ల జెఏసిల ప్రతినిధులు మంత్రి పొన్నంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జెఏసి ప్రతినిధులు మంత్రి ముందు 13 డిమాండ్ల ను ప్రతిపాదించిందని జెఏసి కన్వీనర్ బి.వెంకటేశం తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తమ డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించారని, అధికారులతో చర్చించి న్యాయబద్ధమైన డిమాండ్లను ఈ నెల 14 తేదీ లోవు పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. 9 తేదీ వరకు ప్రజా పాలన విజయోత్సవాలు, ఆ తర్వాత అసెంబ్లీ సమావేశాలు ఉన్న నేపథ్యంలో 14తేదీ వరకు సమయం ఇవ్వాలని మంత్రి కోరడంతో జెఏసి ప్రతినిధుల బృందం అంగీకరించిందని వెంకటేశం వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ సైతం కలిసి తమ సమస్యలను విన్నవిస్తామని చెప్పారు. ఇది ఉద్యమ విరామం మాత్రమేనని ఒకవేళా ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే జెఏసి మళ్లీ ఉద్యమ బాట పడుతుందని ఆయన తెలిపారు.జెఏసితోనే ఆటోకార్మికుల సమస్యలు పరిష్కారం గడిచిన 10 ఏళ్లుగా ఆటో యూనియన్ల జెఏసి ఉద్యమాల ఫలితంగానే ఆటో రిక్షా డ్రైవర్ల సమస్యలు పరిష్కారం లభించిందని వెంకటేశం తెలిపారు. కొన్ని బుర్జువా సంఘాలు తమ జెఏసిపై ఆరోపణలు చేస్తున్నాయని, ఆటో కార్మికుల కోసం ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆటో జెఏసి యూనియన్ ఇచ్చిన సమ్మె పిలువు కారణంగానే ప్రభుత్వంలో కదలిక వచ్చిందని, ఇది ఆటో డ్రైవర్ల విజయమని ఆయన పేర్కొన్నారు.

# మహిళా కబడ్డీ జట్టుకు కిట్లను అందించిన చైర్మన్ మద్ది

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతుందని రంగారెడ్డి జిల్లా కబడ్డీ సంఘం చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి అన్నారు. ఆయన శనివారం సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో రంగారెడ్డి మహిళా కబడ్డీ జట్టుకు కిట్ల ను అందించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7 నుండి 10 వరకు ఎల్బీనగర్ స్టేడియంలో జరిగే పోటీలో మహిళా క్రీడాకారులు ఆత్మస్థైర్యాని కూడగట్టుకుని నైపుణ్యాన్ని చాటి తెలంగాణ రాష్ట్రానికి విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షులు యం.రవి కుమార్ కార్యదర్శి, సుధాకర్ రెడ్డి, .రాజు. ఎక్జిక్యూటివ్ మెంబర్ గోపాల్ ముదిరాజ్, యమ్మ భాష కురుమ, పల్లెల శ్రీనివాస్ రెడ్డి. చైతన్య కోచ్లు జ.చంద్రమోహన్ గౌడ్, లింగం గౌడ్ మరియు క్రీడాకారిణి, క్రీడాకారులు పాల్గొన్నారు.



# డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా : విద్యకల్పన ఏకాంత్ గౌడ్



కూకట్‌పల్లి, మేజర్‌న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లో స్థానిక బస్తి వాసులు డ్రైనేజి సమస్యను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు విద్యకల్పన ఏకాంత్ గౌడ్ తీసుకురావడంతో రిక్షావులర్స్ కాలనీ లోని రోడ్డునెంబర్ 17 లో పర్యటించారు. ఈ సందర్భంగా విద్యకల్పన ఏకాంత్ గౌడ్ మాట్లాడుతు సెంటర్ డ్రైనేజీ కోసం నిధులు మంజూరు అయి నెలలు గడుస్తున్న కానీ స్థానిక అధికారుల నిర్లక్ష్యం వల్ల డ్రైనేజి సమస్య పరిష్కారం కాకపోవడంతో డ్రైనేజి మురుగు నీరు బయటకు రావడంతో స్థానిక బస్తి వాసులు రోగాలబారిన పడి అనేక ఇబంధులను ఎదురుకుంటున్నారని అన్నారు. ఈవిషయాన్ని నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, కూకట్ పల్లి జోనల్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో సినియర్ నాయకులు గణేష్ గౌడ్, నియోజకవర్గం కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పల్నాటి అశోక్, ప్రధానకార్యదర్శి యస్. పి. జీతేందర్, దయాకర్ రెడ్డి, సపంగి యాదగిరి, షాలిని, నాగమణి, తదితరులు పాల్గొన్నరు,

## రోడ్డు ప్రమాద నివారణకు ప్రత్యేక చర్యలు-ధర్పల్లి




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల రక్షణతో పాటు ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక చర్యలకు శ్రీకారం చుట్టడం జరిగిందని లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని మెయిన్ రోడ్కి గేట్ ఉండడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో, అలాగే ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు వెనుక వైపు నుంచి కొత్త గేట్ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్కూల్ సమీపంలోని రోడ్లకు ప్యాచులు వేయించిన జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గోపాల్ రెడ్డి, కృష్ణ రెడ్డి, జైరాం,శ్రీనివాస్,అస్లాం, నాయకులు జైపాల్ రెడ్డి, పి. శ్రీధర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, కే. శ్రీధర్ గౌడ్, సుధీర్, యశ్వంత్, మనోజ్, విష్ణు, వసంత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కర్మన్ ఘాట్ ధ్యానేంజనేయ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

### భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సౌకర్యాలు కల్పించిన ఆలయ ఈవో లావణ్య



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈవో ఎన్ లావణ్య ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయంలో ఉ.6.00 గం.ల నుండి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి జరిపించిన విశేష అభిషేకముల పూజ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. భక్తుల ప్రత్యేక సేవలో సిబ్బంది వెంకటయ్య, జి.రమాదేవి, టి వేణుగోపాల్, అర్చకులు శ మురళీ ధర్ శర్మ, శ్రవణ్ కుమార్ శర్మ, ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ చైర్మన్‌కు అంబాల నారాయణ గౌడ్ వినతి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ను శనివారం తన కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలిశారు. అనంతరం గౌడ జాతి సమస్యలపైన వినతి పత్రం అందజేసి వెంటనే పరిష్కరించాలని కోరారు.పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియా వెంటనే విడుదల, మెడికల్ బోర్డు ఎత్తివేత, 50 ఏండ్లు దాటిన గీతన్న లకు కొత్త పెన్షన్ , జనగామ జిల్లాకు పాపన్న పేరును వెంటనే ప్రకటించడం,ట్యాంక్ బండ్ పైన పాపన్న విగ్రహం నెలకొల్పుట,నీరా కేంద్రాలు జిల్లాలకు విస్తరణ చేయడం,గీత కార్పొరేషన్ కు పాలక మండలి ఏర్పాటు, నిధులు కేటాయింపు, కోకపేట గౌడ భవనం పనులు ప్రారంభం, గౌడ వ్యాపారులను పారిశ్రామిక రంగ ంలో ప్రభు త్వం బాగస్వామ్యం కల్పన, నీరా కేఫ్ లో గౌడ నిరుద్యోగులకు ఉపాధి కల్పన , గీత కార్పొరేషన్ ద్వార గౌడుల కు వ్యక్తిగత రుణాల కల్పన, ప్రతి గీతన్న కు సేఫ్టీ మోకు అందేలా చూడడం వంటి 12 డిమాండ్లను నెరవేర్చాలని తెలి పారు.ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తిని మురహరి గౌడ్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పచ్చిమాట్ల మానస గౌడ్,రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బైరి మహేందర్ గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు దూడల బాగయ్య గౌడ్,రాష్ట్ర అధికార ప్రతినిధి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్ల కాపరుల ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

## గొర్ల కాపరుల సంక్షేమ సంఘం నేతల విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గొర్ల కాపరులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని, ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి తమకు న్యాయం చేయాలని గొర్ల కాపరుల సంక్షేమ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గొర్ల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ ఇతర నేతలతో కలిసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో యాదవ్ కార్పొరేషన్ ను ఇండిపెండెంట్ హోదాతో ఏర్పాటు చేసి, బడ్జెట్ కేటాయింపు చేస్తానన్న హామీని ఇంతవరకు నెరవేర్చలేదని అన్నారు. నాలుగు నెలలకు ఒకసారి జరగాల్సిన గొర్ల డివార్మింగ్ ఏడాదికాలంగా జరగడం లేదని తెలిపారు. పశు సంవర్ధక శాఖ మంత్రిని నేటికీ ఏర్పాటుకు చేయకపోవడం శోచనీయమన్నారు. 40 లక్షల మంది యాదవులు ఉంటే నామినేటెడ్ పోస్టుల్లో ఒక్క గొల్ల కురుమ లేకపోవడం దురదృష్టకరమన్నారు. గ్రామాలలో విలేజ్ డెవలప్మెంట్ కమిటీల ద్వారా గొర్ల కాపరులపై జరుగుతున్న దాడులను ఆపాలని కోరారు. గత ఎన్నికల్లో 52 శాతం గొల్ల కురుమలు కాంగ్రెస్ అండగా నిలిస్తే, వారి పాలనలో గొల్ల కురుమలకు జరుగుతున్న అన్యాయం చెప్పలేనిదని వాపోయారు. డిసెంబర్ 7 తమకు చీకటి రోజు అని ఆవేదన చెందారు. వచ్చే సోమవారము నుంచి జిల్లా ఎస్పీలను కలిసి, తమపై జరుగుతున్న దాడులపై వినతి పత్రాలు ఇస్తామని తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించకుంటే త్వరలో రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు గుండెబోయిన అయోధ్య యాదవ్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు సర్దా వెంకటయ్య యాదవ్ , యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సూర్యనారాయణ యాదవ్, రాములు యాదవ్, మనేయ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ కొండాపూర్ స్టోర్‌లో బ్రైడల్ జ్యువెలరీ షో

కొండావూర్, మేజర్ న్యూస్ : మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సంస్థ .బంగారు కొనుగోలుదారుల కోసం ఎప్పటికప్పుడు నూతన ఒరవడికి శ్రీకారం చుడుతోంది. వినియోగదారుల అభిరుచులకనుగుణంగా బంగారు ఆభరణాలను కళానైపుణ్యతతో నాణ్యతగా తయారు చేస్తోంది. శనివారం కొండావూర్ షోరూంలో బ్రైడల్ జ్యువేలరీ షో ను బిగ్ బాస్ విన్నర్ కౌశల్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ ప్రదర్శన నేటి నుండి 15 డిసెంబర్ వరకు ఈ ప్రదర్శన షో కొనసాగుతుందని షోరూం నిర్వాహకులు తెలిపారు.అనంతరం కొండావూర్ శాఖ నిర్వాహకులు మాట్లాడుతూ వినియోగదారులు అన్కట్ ఆభరణాల ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండ్ల సమాహారం, వివాహ, పార్టీ సంబరాల కోసం ఎరా అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్టశేణి సమకూర్చినట్లు తెలిపారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థలో ఎన్నో అద్వితీయమైన ఆకర్షణీయమైన.. బంగారు వజ్రాభరణాలు సరసమైన ధరలకు




లభిస్తాయన్నారు.తమ సంస్థ వార్షిక ఆదాయంలో నుంచి సామాజిక బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

# జర్నలిస్ట్ శంకర్‌పై బేగం బజార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



హైదరాబాద్, మేజర్న్యూస్: కాంగ్రెస్ సోషల్ మీడియా చైర్మెన్ మన్నే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సతీమణి, వారి కుమార్తె ఫోటోలను జత చేస్తూ తెలంగాణ తల్లి విగ్రహం మీద అసభ్య పదజాలంతో, సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్న జర్నలిస్టు శంకర్, డిగ్ టీవీ సోషల్ మీడియా వేదికపై ఛానల్‌పై చర్యలు తీసుకోవాలని బేగం బజార్ పోలీస్ స్టేషన్ నందు స్టేషన్ ఆఫీసర్‌కు సోషల్ మీడియా టీపీసీసీ సెక్రటరీలు కైలాష్ సజ్జన్, జంగా శ్రీనివాసరావు, హైదరాబాద్ కోర్డినేటర్ వంశీలు కంప్లైంట్ చేశారు.

# బాలమల్లేశ్- ప్రసాద్‌ల మరణం వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు

- అమరుల ఆశయ సాధన కోసం కృషి చేద్దాం
- సిపిఐ నేత అజీజ్ పాషా, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

హైదరాబాద్, మేజర్ న్యూస్: కామ్రేడ్ బాలమల్లేశ్, పోటు ప్రసాద్ ల మరణం వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని ,భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. అమరుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్ లో అఖిల భారత యువజన సమాఖ్య, అఖిల భారత విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర సమితి సంయుక్త ఆధ్వర్యంలో, ఇటీవల కాలంలో అకాల మరణం పొందిన కామ్రేడ్ బాలమల్లేష్, కామ్రేడ్ పోటు ప్రసాద్ ల సంస్మరణ సభ ను హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు క్రాంతి కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా మాట్లాడుతూ, బాలమల్లేశ్, పోటు ప్రసాద్ లు కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల కోసం నిర్విరామంగా




కృషి చేసిన గొప్ప నేతలని వారు కొనియాడారు. విద్యార్థి దశ నుండే ప్రజా సమస్యల పరిష్కారానికై అవిరాళంగా కృషి చేశారని వారు అన్నారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, బాలమల్లేశ్, పోటు ప్రసాద్ లు క్రమశిక్షణ కలిగిన నాయకులని వారు. వారు ఇరువురు సమాజంలోని ప్రజల కోసం నిస్వార్థంగా పాటుపడి ఆ దశలోనే సమాజానికి అంకితమయ్యారని




అన్నారు. కమ్యూనిస్ట్ పార్టీని పటిష్టపరిచేందుకు ప్రచార ఆర్భాటాల్లో ముందు వరుసలో ఉండే వారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి పి.లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.

# కృష్ణయ్యకు పరామర్శ



హయత్ నగర్, మేజర్ న్యూస్: కామినేని హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఎల్.బి నగర్ ఏసిపి కృష్ణయ్యకు రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు శనివారం పరామర్శించారు. ట్రీట్మెంట్ జరుగుతున్న తీరుపై ఆరా తీసి, కృష్ణయ్య ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి అధికారులతో చర్చించి తెలుసుకున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కృష్ణయ్యకి, వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కృష్ణయ్య త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. సీపీ వెంట ఎల్.బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

# సీఎంను కలిసిన కాంగ్రెస్ నాయకులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంగా సీఎం ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జక్కిడి శివ చరణ్ రెడ్డి పలు జిల్లాల నుండి గెలుపొందిన అభ్యర్థుల ను, రాష్ట్ర నూతన కమిటీని ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజారిటిని నమోదు చేసుకున్న జక్కిడి శివ చరణ్ రెడ్డిని అభినందించి శాలువాతో సన్మానించారు.

## నేటి నుండి అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ తరగతులు ప్రారంభం

హయత్ నగర్, మేజర్ న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, స్టడీ సెంటర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్ నగర్ నందు డిగ్రీ మూడో, ఐదవ సెమిస్టర్ తరగతులు ప్రారంభం కానున్నాయని హయత్ నగర్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ నరసయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్న విద్యకల్పన ఏకాంత్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లినియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ చేతన్యనగర్ లోని నాగదేవతా, సుబ్రమణ్య స్వామి దేవస్థానంలో సుబ్రహ్మణ్య సష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన సందర్భంగా స్థానిక కాలనీ వాసులు అనిల్ ఆహ్వానం మేరకు పూజ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు విద్యకల్పన ఏకాంత్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ సంధ్య, షాలిని, నాగమణి, స్థానికులు పాల్గొన్నారు.

### ఖైదీలు, కరెక్షన్ హోమ్ పిల్లల్లో పరివర్తన కోసం

# 'ప్రిజన్ టూ ప్రైడ్', 'నయీ దిశ - రీడిఫైనింగ్ ది ఫ్యూచర్' ప్రారంభం




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఖైదీలు, కరెక్షన్ హోమ్స్ లో ఉన్న పిల్లల జీవితాలలో మార్పు కోసం 'పరివర్తన్ – ప్రిజన్ టూ ప్రైడ్' ఫేజ్ తొమ్మిది, 'నయీ దిశ – రీడిఫైనింగ్ ది ఫ్యూచర్' ఫేజ్ ఆరుని ఇండియన్ ఆయిల్ చైర్మన్ ఏఎస్ సాహ్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫేజ్ లో 28 జైళ్లు, 14 కరెక్షన్ హోమ్స్ లో ఉన్న 1650 మందికి పైగా వ్యక్తులకు ఇండియన్ ఆయిల్ చేరువ కానుం దన్నారు. ఇది ఖైదీలకు మరో అవకాశం కల్పించడ మేనన్నారు. క్రీడల రూపంలో ప్రయోజనం కల్పించడం ఆనందాన్ని ఇస్తుం దన్నారు. 38 నెలల్లో 29 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 150 ప్రదేశాలకు చేరువయ్యామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా 7,300 పైగా వ్యక్తుల జీవితాలు ప్రభావితమయ్యాయని తెలిపారు. కరోనా ఈ కార్యక్రమాలే కాకుండా 'ఉమీద్ – ఏ హోప్' ద్వారా పరివర్తన తెస్తున్నామన్నారు. జైలు శాఖ సహకారంతో ప్రస్తుత, ఒకప్పటి ఖైదీలతో ఇంధన స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. న్యూ ఢిల్లీలోని ఒకానొక ఇండియన్ ఆయిల్ ఫ్యూయల్ స్టేషన్లో గత సంవత్సరం మొట్టమొదటి తీహార్ జైల్ స్టోర్ (టీజే) ప్రారంభించడమనేది అట్టడుగు వర్గాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. ఆజాద్ కా మహోత్సవ్ పేరుతో దేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆగస్ట్ 15, 2021న ఈ పరివర్తన్ – ప్రిజన్ టూ ప్రైడ్ కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు. మొదటి ఫేజ్ జనవరి 26, 2023న కార్పొరేషన్ ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంతో 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 192 ప్రదేశాల్లోని 8950 మంది ఖైదీలు, కరెక్షన్ హోమ్స్ లోని పిల్లలకు పది క్రీడల్లో శిక్షణ అందించడం ద్వారా సాధికారత కల్పించనున్నామని తెలిపారు. సామాజిక ప్రయోజనాల కోసం క్రీడలు నిర్వహిస్తున్నందుకు స్పోర్ట్స్టార్ ఏసెస్ చైర్పర్సన్ అవార్డు – 2023తో పాటు ఆలోచన నాయకత్వం కోసం ప్రతిష్టాత్మక ఆసియా పసిఫిక్ స్టీవ్ అవార్డు కూడా లభించిందన్నారు. చెస్ క్రీడకు ప్రోత్సాహం అందించినందుకు చెస్ ఫర్ ఫ్రీడమ్ కాన్ఫరెన్స్లో భాగంగా 'చెస్ ఫర్ ఫ్రీడమ్ అవార్డు'తో ఇండియన్ ఆయిల్ ను వరల్డ్ చెస్ ఫెడరేషన్ (ఎఫ్ఐడీఈ) ఇటీవల సత్కరించిందని తెలిపారు.

## వై జంక్షన్‌లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అంబేద్కర్ వర్ధంతిని హిమాయత్ నగర్ వై జంక్షన్ లో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, ఎస్సీ మోర్చా హాస్సల్స్ రాష్ట్ర కన్వీనర్ మల్లేష్ ,నందు, అభిషేక్ యాదవ్, మనీలా, శాంతి ,సుధాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ బహిరంగ సభకు తరలి వెళ్లిన నాయకులు

నాచారం, మేజర్‌న్యూస్ : ఆరు అబద్ధాలు అరవై ఆరు మోసాలు కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై సరూర్‌నగర్‌లో నిర్వహించే బీజేపీ పార్టీ బహిరంగ సభకు మేడ్చల్–మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగానీ గోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో బిజేపీ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పోతగానీ గోపాల్‌గౌడ్ మాట్లాడుతు సరూర్‌నగర్‌లో జరిగే ఆరు అబద్దాలు అరవై ఆరు మోసాలు బీజేపీ పార్టీ నిర్వహిస్తున్న బహిరంగ సభకు ముఖ్య అతిథిగా బిజేపీ పార్టీ అధ్యక్షులు జేపీ నడ్డా పాల్గొంటున్నారని తెలిపారు. అబద్దపు గ్యారంటీలు, హామీలతో ప్రజలను వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదిద్దామని తెలిపారు. బిజేపీ పార్టీ బహిరంగ సభకు నాచారం డివిజన్ అధ్యక్షులు మల్కా ప్రకాశ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు కొమ్మగల్ల నవీన్‌కుమార్, బొల్లం చంద్రమౌళి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, రవీకాంత్.రాజీరెడ్డి, గోపి, శేఖర్‌గుప్తా, ప్రతాప్‌రెడ్డి, రమేశ్, బాల్‌రాజు, చారి, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాణి, లావణ్య, రజియా తదితరులు తరలి వెళ్లారు.




## ఎమ్మెల్యే శంకర్ ఓ కులంపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి : బొట్టు విష్ణు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అధికార పార్టీ షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ ఓ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ మాట్లాడిన మాటలను, తక్షణమే వెనక్కి తీసుకోని, క్షమాపణ చెప్పాలని కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షులు బొట్టు విష్ణు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బొట్టు విష్ణు శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఓ కుల సామాజిక వర్గంపై చేసిన వ్యాఖ్యలకు తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. గౌరవప్రదమైన పదవిలో ఉండి, రాజ్యాంగం పై ప్రమాణం చేసిన ఎమ్మెల్యే ఓ సామాజిక వర్గంపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. తెలంగాణ ప్రజలను కులాల పేరుతో, మతాల పేరు తో విభజించి రాజకీయ కుప్పం గడుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులకు తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఓ కులం పై చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యే శంకర్ ఆ సామాజిక వర్గానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు.

# ఎఈసి ఫోరమ్ 2024 స్థిరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి చేయడమే విజన్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎ ఈ సి ఫోరమ్ 2024 ఈరోజు హైదరాబాద్లో అడ్వాన్సింగ్ రెసిలెంట్ అండ్ సస్టైనబుల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అనే థీమ్తో కార్యాచరణకు పిలువునిచ్చింది. సుస్థిరత, సాంకేతిక ఆవిష్కరణలు, స్థితిస్థాపకతపై దృష్టి సారించి భారతదేశం యొక్క క్లిష్టమైన మౌలిక సదుపాయాల సవాళ్లను పరిష్కరించడానికి ఈ ఈవెంట్ ప్రపంచ ఆలోచనాపరులు, పరిశ్రమ మార్గదర్శకులు విధాన రూపకర్తలను ఒకచోట చేర్చింది. జియోస్పేషియల్ వరల్డ్ యొక్క సి ఈ ఓ అయిన సంజయ్ కుమార్ తన ప్రారంభ ఉపన్యాసంలో మాట్లాడుతూ పెరుగుతున్న వాతావరణ–ప్రేరిత విపత్తుల తీవ్రతను ఎదుర్కోవడానికి తక్షణావసరమైన మౌలిక సదుపాయాల అవసరాన్ని సదస్సులు తెలిపారు . తుఫానులు అపూర్వమైన వరదల ప్రభావాలను హైలైట్ చేస్తూ, అవస్థాపన ప్రణాళిక అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు చేయడానికి జియోస్పేషియల్, బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ డిజిటల్ ట్విన్ వంటి అధునాతన సాంకేతికతలను సమగ్రపరచడం యొక్క ప్రాముఖ్యతను కుమార్ వివరించారు .తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మలా జగ్గా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను హైలైట్ చేశారు. తెలంగాణలో అపూర్వమైన పారిశ్రామిక వృద్ధిని సాధించడం, ఆర్థిక ప్రగతి, ఉపాధి అవకాశాలను పెంపొందించడం లక్ష్యంగా సబ్ కమిటీ ఏర్పాటుపై ఆమె చర్చించారు. సౌరభ్ రాయ్ – సి ఈ ఓ అరహాస్ టెక్నాలజీస్ మాట్లాడుతూ, ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్ కన్స్ట్రక్షన్ పరిశ్రమలు భారతదేశ స్థిరమైన భవిష్యత్తు కోసం బ్లూప్రింట్ను కలిగి ఉన్నాయి. వాతావరణ మార్పు కేవలం సంక్షోభం కాదు అని ఆయన అన్నారు

## చేనేతకారుల ప్రోత్సాహానికి ఇండియన్ సిల్క్ గ్యాలరీ చేస్తున్న సేవలు అభినందనీయం




సోమాజిగూడ/మేజర్ న్యూస్ : చేనేతకారుల ప్రోత్సాహానికి ఇండియన్ సిల్క్ గ్యాలరీ చేస్తున్న సేవలు అభినందనీయమని, నాణ్యమైన వస్త్రాలకు చిరునామా ఇండియన్ సిల్క్ గ్యాలరీ అని ఇండియన్ హ్యాండ్లూమ్ అంబాసిడర్, మాజీ మిస్ ఏషియా ర్రీష్మ ఠాకూర్ అన్నారు. శనివారం శ్రీనగర్ కాలనీలోని సత్యసాయినిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట నిర్వహిస్తున్న సిల్క్ ఎగ్జిబిషన్ కు సంబంధించి ఫ్యాషన్ షోను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ర్రీష్మఠాకూర్ హాజరై మాట్లాడుతూ చేనేతవస్త్రాలను ప్రతిఒక్కరూ ధరించాలని, ఇండియన్ సిల్గ్యాలరీలోని చీరలు సరికొత్తగా ఉంటాయని, నగరఫ్యాషన్ ప్రియులను అమితంగా ఆకట్టుకుంటుందన్నారు. మోడల్స్, గృహిణులు ఇండియన్ సిల్క్ గ్యాలరీలోని అరుదైన, అందమైన రంగురంగుల చీరలను ధరించి హొయలుపోయారు. ప్రత్యేకమైన పటోల, బెనారస్, గద్వాల, పోచంపల్లి, గుజరాతీ, కొల్కటా, చెందేరీ, ఇక్కత్, వెంకటగిరి చీరలు ఈ ఎగ్జిబిషన్ లో కనువిందుచేయనున్నాయి. చేనేతకారులకు చేయూతను అందిస్తూ వారి ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేరువ చేస్తూ వారధిగా నిలుస్తున్న ఇండియన్ సిల్క్ గ్యాలనీ ఎండీ శ్రీనివాసరావు కృషిని ప్రశంశనియమని హ్యాండ్లూమ్ క్యురేటర్ శ్రీదేవి నిరుప్ అన్నారు. ఈ సిల్క్ ఎగ్జిబిషన్ 8 నుండి 15వరకూ కొనసాగనుంది.

# పాలమూరు వీర రేవంత్ రెడ్డి పాట ఆవిష్కరించిన టీపిసిసి చీఫ్



హైదరాబాద్ /మేజర్ న్యూస్ : పాలమూరు వీర రేవంత్ రెడ్డి పాటలను శనివారం ఆసెంబ్లీ ఆవరణలో విడుదలచేసిన, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఈసందర్భంగా రచయిత, నిర్మాత, రాచాలను అభినందించిన టీ పి సి సి, చీఫ్. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా, ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి పై పాలమూరు వీర అనే పాటను టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ శనివారం అసెంబ్లీ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రముఖ నిర్మాత, రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో కవి,రచయిత రేలారే ప్రసాద్ రచించిన పాలమూరు వీర అనే గీతం అద్భుతంగా ఉందని, రేవంత్ ఒక్కడిగా ఎదిగివచ్చిన విధానం పార్టీని అధికారంలోకి తీసుకురావడమే కాకుండా ముఖ్య మంత్రిగా ఎదిగిన విధానం గురించి చాలా గొప్పగా చెప్పారని తెలిపారు. అదేవిధంగా అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపు పూర్తి చేసిన పథకాలు, ఉద్యోగాలు మరియు అభివృద్ధి గురించి కూడా ఇందులో చక్కగా పొంందు పరిచారు అని కొనియాడారు ఈ పాట నిర్మాత, రాచాల యుగంధర్ గౌడుని, రచన చేసిన రేలా రే ప్రసాద్ ను, సంగీతం అందించిన కళ్యాణ్ కీస్ మరియు గాయకుడు కార్తికేయను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గాలిగల్ల సాయిబాబా, నవీన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 10వ తేదినుంచి 15వ తేదివరకు జరిగే క్రీడ పోటీల నిర్వహణ-ఎస్.ముజీబ్‌హుస్సేనీ




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓస్ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో శనివారం జిల్లా సంఘం నిర్వహిస్తున్న 11వ వార్షికో క్రీడోత్సవాలపై టి.ఎన్.జి.ఓస్.కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ ఈనెల 10వ తేదినుంచి 15వ తేదివరకు దోమలగూడలోని గగన్‌మహల్ గ్రౌండ్‌లో ఉదయం 10.00 గంటలనుంచి సాయంత్రంవరకు క్రీడల పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్‌కుమార్ యాదవ్,రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,డి. సీతక్క,మైనార్టీస్ రె సిడెంటల్ స్కూల్స్ చైర్మన్ ఫయీమ్ ఖురేషి,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,టి.ఎన్.జి.ఓ. కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, తదితరులు పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈ పోటీల్లో క్రి కెట్ పోటీలతోపాటు ఇతర క్రీడలుకూడ ఉంటాయని, ఉద్యోగులందరు ఈ పోటీలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, కొండల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మహ్మద్ నజీర్, అరుణ్, శ్రీనివాస్‌గౌడ్,సిటీ అధ్యక్షులు శ్రీకాంత్,జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,కె.శ్రీనివాస్, నరేష్, సభ్యులు గీతా, వైదిక్, జిల్లా ఏ.పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్,మహ్మద్ ముస్తఫా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### నాంపల్లి మండల కార్యాలయంలో తహసీల్దార్ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో

## సి.ఎం. కప్ కోసం మండల సమన్వయ సమావేశం

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః ముఖ్యమంత్రి కప్-2024 కోసం శనివారం నాంపల్లి మండల కార్యాలయంలో మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్‌కుమార్ అధ్యక్షతన ప్రత్యేకంగా మండల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా మండల స్థాయి ఈవెంట్ పోటీలు అనగా అథ్లెటిక్స్,(14సంవత్సరాలలోపు, ఆపై),కబడ్డీ,ఖో-ఖో,ఫుట్‌బాల్ (18 సంవత్సరాలలోపు)వాలీబాల్, యోగా పోటీలన్ని లాల్‌బహద్దూర్ స్టేడియంలో ఈనెల 10వతేదినుంచి 12వ తేదివరకు, జిల్లా స్థాయి పోటీలు ఈనెల 16వ తేదినుంచి 19వ తేదివరకు ,రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 29వ తేదినుంచి జనవరి,1వ తేదివరకు జరుగుతాయని తహసిల్దార్ ఎం. ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఈ పోటీల నిర్వహణలో వివిధ ప్రభుత్వ శాఖల అధికార,సిబ్బందికూడ భాగస్వామ్యం అయి,పోటీలు సకాలంలో ముగిసేందుకు తమవంతు సహకారం అందిస్తారని ఆయన చెప్పారు. వైద్య సహాయంకోసం డిప్యూటీ డి.ఎం. అండ్ హెచ్.ఓ. కింగ్‌కోఠి ఆసుప6తిద్వారా వేదికవద్ద ప్రత్యేకంగా వైద్య సౌకర్యాలను ఏర్పాటు చేస్తారన్నారు. లాజిస్టిక్స్,సమన్వయంకోసం ప్రత్యేకంగా వేదికవద్ద సమన్వయానికి విద్యా శాఖ ఫిజికల్ డైరెక్టర్‌కూడ అందుబాటులో ఉంటారన్నారు. నమోదు ప్రచారంకోసం రాష్ట్ర ప్రభుత్వం గడువు పొడిగించిన నేపథ్యంలో ఏక్కువ మంది ఈ పోటీల్లో పాల్గొనేందుకు తగిన ప్రచార కార్యక్రమాన్ని మరింత ముమ్మరంగా నిర్వహించబడుతుందన్నారు. వేదిక సౌకర్యాలకోసం తాగునీరు,ఇతర అవసరాలకు సంబంధించి,అవసరమైన శాఖలకు ప్రత్యేకంగా లేఖలు పంపడం జరిగిందని తహసిల్దార్ ఎం. ప్రేమ్‌కుమార్ తెలిపారు. కీడా స్ఫూర్తిని పెంపొందించడంద్వారా యువత భాగస్వామ్యాన్ని ప్రొత్సహిం




చడంద్వారా ముఖ్యమంత్రి కప్-2024ను విజయవంతం చేసేందుకు అందరు నిబద్ధతతోకల్సి పనిచేసేందుకు ప్రత్యేకంగా తీర్మానించడం జరిగిందని మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఈ మండల సమన్వయ సమావేశంలో నాంపల్లి మండల డిప్యూటీ తహసిల్దార్ బి. విశ్వేశ్వర్,నాంపల్లి మండల ఉప విద్యాశాఖాధికారి బానోతు వేంకటేశ్వర్లు,జిల్లా డిప్యూటీ డి.ఎంఅండ్ హెచ్.ఓ. డా. సాయిబాబా,కబడ్డీ కోచ్ ఎన్. సత్యనారాయణ,మండల ఫిజికల్ డైరెక్టర్ నఫీస్ సిద్దిఖీ,రెజ్లింగ్ కోచ్ ఎం. జైపాల్,బాస్కెట్ బాల్ కోచ్ బి. విశాల్, వాలీబాల్ కోచ్ జి.వినోద్‌కుమార్,హ్యాండ్ బాల్ కోచ్ కె. దీపక్ ప్రసాద్,మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆశ్విన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

### ఆదిత్య మెహతా ఫౌండేషన్ అథ్లెట్ల విజయాలతో

## వరల్డ్ ఎబిలిటీ స్పోర్ట్స్ యూత్ గేమ్స్‌లో నాలుగవ స్థానంలో భారత్



బంజారాహిల్స్, మేజర్‌న్యూస్ : ఆధునిక పారా స్పోర్ట్స్ అకాడమీ, రీహాబిలిటేషన్ సెంటర్ ఆదిత్య మెహతా ఫౌండేషన్ (ఏఎంఎఫ్)లో శిక్షణ పొందిన పారా అథ్లెట్లు అసాధారణ విజయాలు సాధించారు. రంగారెడ్డి జిల్లాలోని జవహర్ నవోదయ విద్యాలయ (జేఎన్‌వీ) సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చదువుతున్న ఈ యువ ఛాంపియన్లు థాయ్‌లాండ్‌లోని రచ్చసింహలో నిర్వహించిన వరల్డ్ ఎబిలిటీ స్పోర్ట్ యూత్ గేమ్స్ 2024లో భారతదేశానికి నాల్గవ ర్యాంకు సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్లో శిక్షణ పొందిన ఈ అథ్లెట్లు మూడు రోజుల్లో 16 మెడల్స్ (5 బంగారం, 8 వెండి, 3 కాంస్యం) గెలుచుకున్నారు. ప్రథమేష్ (16) మహారాష్ట్ర నుంచి 80 కిలోల విభాగంలో పవర్ లిఫ్టింగ్‌లో రెండు రజత పతకాలు సాధించారు. దేవేంద్ర (14) అండర్ 17 కేటగిరీ తెలంగాణ నుంచి షాట్ పుట్, డిస్కస్ త్రోలో రెండు బంగారు పతకాలు, స్ప్రింటింగ్‌లో ఒక రజత పతకం, జ్యోతి (16) హర్యానా నుంచి 20 ఏళ్లలోపు కేటగిరీలో జావెలిన్ త్రోలో ఒక బంగారు పతకం డిస్కస్ త్రో, షాట్‌పుట్‌లో రెండు రజత పతకాలు, శివాని (16) ఆంధ్రప్రదేశ్ నుంచి 20 ఏళ్లలోపు కేటగిరీ షాట్‌పుట్‌లో ఒక బంగారు పతకం, సతీష్ (14) అండర్ 17 కేటగిరీలో షాట్ పుట్, డిస్కస్ త్రోలో రెండు రజత పతకాలు, ప్రీతమ్ (15) హర్యానా నుంచి అండర్ 17 కేటగిరీలో షాట్‌పుట్‌లో ఒక రజత పతకం, జావెలిన్ త్రోలో ఒక కాంస్య పతకం, జాను (16) అండర్ 17 కేటగిరీలో షాట్ పుట్, జావెలిన్ త్రోలో రెండు కాంస్య పతకాలు, లక్ష్మీకాంత్ (16) కర్ణాటకకు చెందిన 20 ఏళ్లలోపు కేటగిరీలో ట్రిపుల్ జంప్‌లో ఒక బంగారు పతకం గెలుచుకున్నారు. ఇన్వెస్కో, ఆల్కాన్, జీఎంఎంసీఓ సహా దాని మద్దతు దారులకు ఆదిత్య మెహతా ఫౌండేషన్ కృతజ్ఞతలు తెలిపింది. మాకు పెద్ద కలలు కనడానికి, మాపై నమ్మకం పెట్టుకునే ధైర్యాన్ని ఆదిత్య మెహతా ఫౌండేషన్ శిక్షణ మద్దతు తిరుగులేనిదని ఒక క్రీడాకారుడు తెలిపారు.

**ఆదిత్య మెహతా ఫౌండేషన్ గురించి...** నవోదయ విద్యాలయ సమితితో కలిసి ఆదిత్య మెహతా ఫౌండేషన్ ఈ క్రీడాకారులను గుర్తించింది. కృషి, పట్టుదల, ఆదిత్య మెహతా ఫౌండేషన్ మద్దతుతో అంతర్జాతీయ ఛాంపియన్లుగా ఎదగడంలో సహాయ పడింది. వరల్డ్ ఎబిలిటీ స్పోర్ట్ యూత్ గేమ్స్ 2024 విజయంతో యూత్ ఆసియన్ గేమ్స్ కోసం అర్హత సాధించే దిశగా ఇది కీలకమైన మైలురాయిగా నిలిచింది. పారా స్పోర్ట్స్ ద్వారా జీవితాలను మార్చడం ఈ యువ క్రీడాకారులలో చాలా మంది గతంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలుగా వర్గీకరించారు. పారా స్పోర్ట్స్‌లో పాల్గొనడం ద్వారా వారి జీవితాలు మారిపోయాయి.

## శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు





హఫీజ్ పేట్, మేజర్ న్యూస్ : శ్రీకృష్ణ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవ వేడుకల్లో భాగంగా మదీనాగూడలో ఏర్పాటు చేసిన సే నో టు డ్రగ్స్, వుమెన్ సేఫ్టీ, చైల్డ్ సేఫ్టీ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విజయోత్సవాల కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, తెలంగాణ రాష్ట్ర టిజిటిఎస్ చైర్మన్, టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్ కుమార్, ఎంబిసి చైర్మన్ జేరిపేటి జైపాల్, షి టీమ్స్ సిఐ సునీత, మియపూర్ సిఐ క్రాంతి కుమార్, ట్రాఫిక్ డిపార్ట్మెంట్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ నార్కోటిక్ డ్రగ్స్‌పై అవగాహన సదస్సు





హయత్ నగర్, మేజర్ న్యూస్: పల్లవి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డిఎస్పి రమేష్ బాబు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ కుమార్, శ్రీనివాసరావు పాల్గొని నార్కొటిక్స్ డ్రగ్స్ పై వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. చుట్టు పక్కల ఎవరైనా డ్రగ్స్, గంజాయి తీసుకున్నట్లు గమనిస్తే వెంటనె 1908, 8712671111 సంపదించగలరని తెలిపారు. ఈ సదస్సులో భాగంగా పల్లవి ఇందునీరింగ్ కళాశాల యాజమాన్యం ఎక్యుటివ్ డైరెక్టర్ డా.మల్కా నవీన్కుమార్, డైరెక్టర్ డా. రామశేషగిరి రావ్, ప్రిన్సిపల్ డా. ఎం.బి. రాజు, హెచ్ఒడీలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు సుమారుగా 300 మందికి పైగా ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

### అంబేద్కర్ వర్సిటీ ఇంచార్జ్ రిజిస్ట్రార్‌గా డా.యల్. విజయ క్రిష్ణా రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): డా. బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఇంచార్జ్ రిజిస్ట్రార్గా డా.యల్. విజయ క్రిష్ణా రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. డా. ఎల్వీకే రెడ్డి ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో విద్యార్థి సేవల విభాగాధిపతిగా పని చేస్తున్నారు. అంబేద్కర్ విశ్వవిద్యాలయ ఇంచార్జ్ రిజిస్ట్రార్గా ఆయన శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నెల్లూరు (ఆంధ్ర ప్రదేశ్) లోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా మార్చి 28, 2020 నుండి జూన్ 30, 2022 వరకు సేవలు అందించారు. యూనివర్శిటీ ఇంచార్జ్ విద్యార్థి సేవల విభాగాధిపతిగా డా.వై.వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. డా.వెంకటేశ్వర్లు విశ్వవిద్యాలయం లో 2007 అసిస్టెంట్ డైరెక్టర్గా ఉద్యోగంలో చేరారు. విశ్వవిద్యాలయంలో వివిధ హోదాల్లో అయన సేవలందించారు. పరీక్షల అదనపు కాంట్రోలర్ గా డా. జి. దయాకర్ నాయమితులయ్యారు. పరీక్షల నియంత్రణ విభాగంలో ఆయన శనివారం బాధ్యతలు స్వీకరించారు.

# రద్దయిన వీఆర్ఓలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి



## రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్కకు వీఆర్ఓ జేఏసి వినతి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో గతంలో ప్రజలకు రెవెన్యూ సేవలు అందించిన వి.ఆర్.ఓ.లను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకునేందుకు తగిన చొరవ తీసుకోవాలంటూ శనివారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ప్రత్యేకంగా వి.ఆర్.ఓ. జే.ఏ.సి. చైర్మన్ గోల్కొండ సతీష్, అదనపు సెక్రెటరీ జనరల్ పల్లెపాటి నరేష్‌లు మర్యాద పూర్వకంగా ఉప ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రెవెన్యూ విభాగంలో వి.ఆర్.ఓ.లు కీలక పాత్రను పోషించి, ప్రజలకు రెవెన్యూ సేవలు అందించారని,గ్రామ రెవెన్యూ వ్యవస్థను రద్దు చేయడం ఎంతో దుర్మార్గమైన చర్యఅని వారు విమర్శించారు. గత టి.ఆర్.ఎస్.ప్రభుత్వం చట్టబద్ధత లేకుండా వి.ఆర్.ఓ. వ్యవస్థను రద్దు చేయడంవల్ల,రాష్ట్రంలో రైతులు,గ్రామస్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వారు చెప్పారు. రద్దయిన వి.ఆర్.ఓ.లు ప్రమోషన్ అవకాశాలు కోల్పోయారని,వి.ఆర్.ఓ.లు సరియైన హోదాలు పొందలేకపోతున్నారని వారు ఆవేదనను వ్యక్తంచేశారు. రెవెన్యూ ఉద్యోగులపై దాడులు జరుగడం ఎంతో దురదృష్టకరమని,వి.ఆర్.ఓ.లను తిరిగి రెవెన్యూ విభాగంలోకి తీసుకోవడంవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో ప్రయోజనంతోపాటు ప్రజలకు,రైతులకుకూడ ఎంతో మేలు కలుగుతుందని వారు పేర్కొన్నారు. వి.ఆర్.ఓ.లను తిరిగి రెవెన్యూ విభాగంలోకి తీసుకోవడం విషయంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,క్యాబినేట్ సబ్ కమిటీ చైర్మన్‌గా, వి.ఆర్.ఓ.ల సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించి పరిష్కారం చూపిస్తామని తమకు తగిన హామీ ఇచ్చినట్లు గోల్కొండ సతీష్,పల్లెపాటి నరేష్‌లు తెలిపారు.

# నేడు ట్యాంక్ బండ్‌పై ఎయిర్ షో



హైదరాబాద్,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా ఈ నెల 8వ తేదీన హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఎయిర్ షో నిర్వహించనున్నారు. ఈ ఎయిర్‌షో 30 నిమిషాల పాటు నిర్వహించనున్నారు. ఎయిర్ షోలో భాగంగా వాయుసేన విమానాలు విన్యాసాలు ప్రదర్శించనున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ట్యాంక్‌బండ్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించనున్నట్లు పోలీసులు తెలిపారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని పోలీసులు సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు

# బిజెపి బహిరంగ సభకు తరలి వెళ్లిన బిఎన్‌రెడ్డినగర్ బిజెపి శ్రేణులు

## జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన వైఫల్యాలపై నిర్వ హించిన భారీ బహిరంగ సభకు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బిఎన్‌రెడ్డినగర్ బిజెపి శ్రేణులు, కాలనీల వాసులు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం కార్పోరేటర్ మాట్లాడుతూ కాం గ్రెస్ పార్టీ ఏడాది పాలన వైఫల్యాలు, నెరవేరని హామీలు, మరిచిపోయిన వాగ్దా నాలపై ప్రజలను చైతన్యం చేసేందుకు సభ జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మోస పూరిత వాగ్దానాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్య క్ర మంలో బిజెపి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కొంతం నవకిశోర్‌రెడ్డి, డివి జన్ వర్కింగ్ ప్రసిడెంట్ విష్ణువర్ధన్‌రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

# శ్రీనివాస్ గౌడ్ ఆత్మహత్యకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోండి

## -ఇన్స్‌పెక్టర్‌కు బాబా ఫసియుద్దీన్, సీఎన్‌రెడ్డిల ఫిర్యాదు



ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. సుసైడ్‌కు కారణంగా చూపుతు లేటర్ రాయడం అలాగే సెల్ఫీ విడియో రికార్డింగ్ ద్వార శ్రీనివాస్ గౌడ్ తన గోడును వెళ్ళబుచ్చుతు ఆత్మహత్య చేసుకున్న ఘటనపై గేటర్ హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బాబా ఫసియుద్దీన్, సీఎన్.రెడ్డి మాట్లాడుతూ మాగంటి గోపీనాథ్ అనుచరులం అంటు చెప్పుకుంటు తీరుగుతున్న బీఆర్‌ఎస్ నేతలు ప్రశాంత్, సాయి చరణ్, రాజు ఈ ముగ్గురు ఇంటి విషయంలో శ్రీనివాస్ గౌడ్ కుటుంబాన్ని టార్చర్ పెట్టిన విధానాన్ని తట్టుకోలేక శ్రీనివాస్ ఆత్యహత్య చేసుకున్న విషయం తేటతెల్లం అవుతుంది. వెంటనే కేసు నమోదు చేసి దోషులను కఠినంగా శిక్షాలని కోరుతూ శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి బాబా, సీఎన్.రెడ్డి బోరబండ ఎస్‌హెచ్‌ఓ వీర శేఖర్‌కు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. అనంతరం బాబా మాట్లాడుతూ మృతుని కుటంబానికి కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుంది. ఘటన విషయం తెలుసుకున్న ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ ద్వార శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం సహాకారం అందిస్తుందని భరోసా కల్పించారు. శ్రీనివాస్ గౌడ్ ఆత్యహత్యకు కారణమైన దోషులుకు శిక్ష పడేంతవరకు కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని బాబా తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం

## -ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి ఎల్ వో సి చెక్కును శనివారం నేను అందించారు.ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అందించారు.

హస్తినవురం డివిజన్ పరిధిలోని ఇంద్రప్రస్త కాలనీ లో నివాసం ఉంటున్న దనమ్మ వెన్నుముక సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్నారు. వారి వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే దేవీరెడ్డిని కలిశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయించారు.దానికి గాను వారికి 2,00,000(రెండు లక్షల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రవి ముదిరాజ్,చంద్రశేఖర్ రెడ్డి,బాధిత భర్త ప్రవీణ్ కుమార్,సూరంపల్లి యాదయ్య లుపాల్గొన్నారు.

# కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడును కలిసిన నలంద చైర్మన్ శ్రీనివాస రాజా



వెంగళరావునగర్, మేజర్ న్యూస్: పార్లమెంట్ సభ్యులు, కేంద్ర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మో హన నాయుడును వెంగళరా వునగర్‌లోని నలంద విద్యా సంస్థల చైర్మన్ మంతెన శ్రీనివాస రాజా మర్యాద పూర్వకంగా కలిశారు. నలంద చైర్మన్ శ్రీని వాస రాజాతో తనకున్న సాన్నిహి త్యంతో మంత్రి రామ్మోహన్ నాయుడు పిలుపు మేరకు ఢిల్లీ వెళ్లిన శ్రీనివాస రాజా ఆయనను పార్లమెంట్ భవనంలో కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఇరువురు కలిసి కాసేపు ముచ్చటించుకున్నారు. ఈ సందర్భంగా మంతెన శ్రీనివాస రాజా మాట్లాడుతూ తమకు కింజరాపు రామ్మోహన నాయుడు చిరకాల మిత్రులని, చిన్న వయసులోనే ఆయన కేంద్ర మంత్రిగా ఎదగడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. భవిష్యత్తులో ఆయన మరెన్నో ఉన్నత పదవులను అధిష్టించాలని ఆకాంక్షించారు. కేంద్ర మంత్రిగా ఉన్నప్పటికీ ఆయన ఆత్మీయ పలకరింపు, స్వాగతించిన విధానాన్ని ఎప్పటికీ మర్చిపోలేనన్నారు.

# వీసీని కలిసిన అంబేద్కర్ వర్సిటీ జేఏసీ నేతలు

- భూ కేటాయింపు ప్రభుత్వ లేఖను ఉపసంహరించుకునేలా చూడాలని జేఏసీ విజ్ఞప్తి,
- నిర్ణయం వచ్చే వరకు నిరసనలు యధాతథంగా కొనసాగుతాయి : జేఏసీ




హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ పది ఎకరాల స్థలం జవహర్ లాల్ నెహ్రూ అర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి (జె.ఎన్.ఏ.ఎఫ్.ఏ.యూ) కేటాయించాలనే ప్రభుత్వ లేఖను వెంటనే ఉపసంహరించుకోవాలని విశ్వవిద్యాలయ నూతనంగా నియామకమైన ఉపకులపతిని ప్రొ.ఘంటా చక్రపాణిని జేఏసి సభ్యులు శనివారం విశ్వవిద్యాలయంలో కలిశారు .ఉన్నత విద్యా శాఖ జారీ చేసిన లేఖను ఉపసంహరించుకునేలా చూడాలని విజ్ఞప్తి చేశారు .ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.చక్రపాణి జేఏసీ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు . ఆయన మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ భూమి ఇతర యూనివర్సిటీ కి కేటాయించేలా ఇచ్చిన లేఖ ఉపసంహరించుకునేలా, ఈ సమస్యను ప్రభుత్వం దృాఎష్టికి సమస్య పరిష్కారం కోసం పనిచేస్తానని, అప్పటి వరకు జేఏసీ విశ్వవిద్యాలయ అభివృాఎద్ధికి సహకరించాలని కోరారు. వీసీని కలిసిన వారిలో జేఏసీ బృాఎందంలో చైర్పర్సన్ ప్రొ. పల్లవీ కాబడే, జేఏసి కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ డా. వేణుగోపాల్ రెడ్డి, డా.రంబింద్రనాథ్ సోలమన్, డా.ఎల్వీకే రెడ్డి, డా. వై. వెంకటేశ్వర్లు, కాంతం ప్రేమ కుమార్, డా. యాకేశ్ దైద, ప్రొ.చంద్రకళ, ఎన్.సి. వేణుగోపాల్, రుశేందమ్రణి, రజనీకాంత్, పాండు, షబ్బీర్, డా.కిషోర్, డా.రాఘవేంద్ర, తదితరులు ఉన్నారు. అనంతరం 79 వ రోజు కూడా జేఏసీ సభ్యులు, ఉద్యోగులు, విద్యార్థులు విశ్వవిద్యాలయంలో ప్రభుత్వ లేఖ ఉపసంహరించుకోవాలంటూ మధ్యాహ్నా భోజన విరామ సమయంలో పరిపాలన భవనం ముందు బైఠాయించి, ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసను కొనసాగించారు. ప్రభుత్వం నుంచి తమ డిమాండ్ కు అనుకూలంగా నిర్ణయం వచ్చే వరకు నిరసనలు కొనసాగుతాయని జేఏసీ నేతలు ప్రకటించారు. ప్రభుత్వం ప్రొ. ఘంటా చక్రపాణిని వీసీగా నియమించడాన్ని జేఏసీ సభ్యులు స్వాగతించారు.

# కార్మికుల వెంటే కాంగ్రెస్




ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : ఇండియన్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సభ రవీంద్ర భారతిలో జరిగింది అన్ని జిల్లాల అన్ని రంగాల సంస్థ అనుబంధ కార్మిక సంఘాలు పాల్గొన్నాయి.అధ్యక్షుడు డాక్టర్ జీ.సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రాష్టంలో ప్రథమ సంవత్సరం పూర్తి అయ్యిందని కార్మికరంగాల సమస్యలు చాలా ఉన్నాయని వాటిని సీఎం కు విన్నవిస్తామని సంజీవరెడ్డి పేర్కొన్నారు.ఇంకా కొన్ని కార్మిక రంగాల్లో యూనియన్స్ పెట్టాల్సిన అవసరం ఉందని నేతలు క్రియాశీలకంగా ఉండాలని సంజీవరెడ్డి సూచించారు.కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సంజీవరెడ్డి కోరారు.ఆశా వర్కర్స్ మాట్లాడుతూ కరోనా కాలంలో సైతం తాము చేసిన సేవలు గొప్పవని జీవితాలను త్యాగసం చేసామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేసి వేతనాలు పెంచాలని కోరారు.ఆర్టీసీ కార్మిక నేతలు మాట్లాడుతూఆర్టీసీలో సంఘాలు పెట్టుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించాలని సూచించారు.టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రి డీ. సీతక్క అతిథులుగా పాల్గొని కార్మికుల డిమాండ్లకు సంఘీభావం తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల వెంట ఉంటుందని కార్మికులు నేతలు కాంగ్రెస్ వెంట ఉండాలని కోరారు. :

## కృష్ణ నగర్‌లో కన్నుల పండువగా సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవం



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : కృష్ణ నగర్ ప్రసన్నాంజనేయ స్వామి మరియు శ్రీ శ్రీ శ్రీ బ్రాహ్మరంభ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ కన్నుల పండుగగా జరిగిన ఈ కళ్యాణోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.**వేలాదిగా భక్తుల సందడి:** ఈ పవిత్ర కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి పుణ్యం సాంద్రం చేసుకున్నారు. భక్తులంతా ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ మహోత్సవాన్ని వీక్షించారు. **ప్రత్యేక అతిథులు:**మాజీ తెలంగాణ టూరిజం కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త దంపతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇతర దంపతులతో కలిసి పితల మీద కూర్చుని కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ఈ.ఎల్. రామయ్య మాట్లాడుతూ, మహిళా భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామి వారి పూజ కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని సేవించుకున్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టాం అని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న వారు:ఈ వేడుకలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు డి. శ్యామ్ బాబు, ప్రధాన కార్యదర్శి పి. మురళీ, సంయుక్త కార్యదర్శి కె. మన్మోహన్, ప్రచార కార్యదర్శి వి. సుధాకర్, కోశాధికారి వి. కనకయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవం భక్తుల హృదయాలను తాకి భక్తి తరంగాల మధ్య విజయవంతంగా ముగిసింది.

## సామాజిక సేవే పరమావధిగా సమాజ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సాయి బృందం

అలాల్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ యువజన విభాగం బీజేవైఎం జాతియ కోశాధికారి, అస్సాం ఇంచార్జి, 'టీం సాయి సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపక సభ్యులు పీఎం సాయి ప్రసాద్ నేతృత్వంలో, శనివారం డిసెంబర్ కౌకూర్ బస్టాప్ వద్ద నిపుణులైన వైద్య బృందంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. టీం సాయి సామాజిక సేవా సంస్థ గతంలో ఆయుష్మాన్ మల్కాజిగిరి పేరుతో 'టీం సాయి ఆధ్వర్యంలో పలు ప్రదేశాలలో వైద్య శిబిరాలను నిర్వహించారు., మౌలాలి, ఆల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారంలోని వజ్ర వెంకీ కమ్యూనిటీ హాలులో, వడ్డేటి యాదవ సంఘం కమిటీ హాలులో, యాప్రాల్ బండ బస్తీలోని, వెంకటాపురం డివిజన్ లో, మల్కాజ్గిరిలో,సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మచ్చబొల్లారం డివిజన్ లోని కౌకూరు బస్టాప్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని సంస్థ సభ్యులు తెలిపారు. శనివారం నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు తరుణ్రెడ్డి హజారైయ్యారు. ఇతర సీనియర్ నాయకులు డి. వెంకటేష్ ,పద్మిని , అజిత్ సాయి ప్రకాష్ చౌదరి , మల్లికార్జున్ యాదవ్ ,




ఆంథోని రవి కిరణ్ , డా. సత్యనారాయణ బాబు , పక్కా శివ , అవినాష్ ,సుజాత రజనీకాంత్ , సుదర్శన్ , ప్రదీప్ , నిఖిల్ , ఆదిత్య , రాజేష్ యాదవ్, రమేష్ యశ్వంత్ , శాస్త్రి , తదితరులు పాల్గొన్నారు.

### సీతాఫలమండి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు అంబాల రాజేశ్వర్ ఆధ్వర్యంలో

# బహిరంగ సభకు తరలిన నాయకులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ బహిరంగ సభకు విచ్చేస్తున్న బీజేపీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా విచ్చేస్తున్న సందర్భంగా సీతాఫలమండి డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి సరూర్ నగర్ స్టేడియం గ్రౌండ్స్ వరకు బస్సులో సభా ప్రాంగణానికి చేరుకున్న బీజేపీ నాయకులు.

## ఈనెల 10 11 12వ తేదీలలో సీఎం కప్ క్రీడా పోటీలు

### బహదూర్‌పురా తహసీల్దార్ చంద్రశేఖర్



చార్మినార్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా బహదూర్పుర మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఈనెల 10 11 12వ తేదీలలో కులి కుతుబ్ షా స్టేడియంలో నిర్వహించనున్నట్లు బహదూర్పురా తహసిల్దార్ చంద్రశేఖర్ తెలిపారు శనివారం రోజు మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు ఫుట్బాల్ వాలీబాల్ కోకో కబడ్డీ. అథ్లెటిక్స్ యోగ పోటీలలో కళాశాల మరియు పాఠశాలలకు చెందిన విద్యార్థులతో పాటు స్థానిక యువకులు ఈ పోటీల్లో పాల్గొన్న వచ్చునని ఆయన వివరించారు ఈ క్రీడా పోటీలు పదో తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు ఎందుకు అసక్తి కలిగిన వారు .//2024... లేదా బహదూర్పురా తహసిల్దార్ ను సంప్రదించవచ్చునని పదో తేదీన ఉదయం 10 గంటలకు కులీ కుతుబ్షా స్టేడియంలో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు ఈ సీఎం కప్ క్రీడా పోటీలను చార్మినార్ శాసనసభ్యులు మీ జుల్ఫికార్ అలీ మరియు బహదూర్పురా శాసనసభ్యులు మహమ్మద్ ముబీన్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు ఈ క్రీడాల్లో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలతో పాటు జిల్లాస్థాయి క్రీడాలకు అర్హత కల్పించినట్లు తెలిపారు

## నా బాల్యాన్ని చేతికి ఇచ్చిన కీలుగుర్రం : డా. ఎన్. గోపీ



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : దక్కన్ సాహిత్య సభ, నిర్వహణలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతోనిర్వహించిన డా. ఎన్. గోపి బాల గీతాల పుస్తకం కీలుగుర్రం ఆవిష్కరణ జరిగింది. ఈ గీతాలను డా. ఎన్. గోపి 1965'-66 ప్రాంతంలో రచించగా ఇటీవల పత్తిపాక ఫౌండేషన్'గరిపెల్లి ట్రస్టులు దీనిని ప్రచురించాయి. రవీంద్ర భారతి సమావేశమందిరంలో జరిగిన ఆవిష్కరణ సభకు సాహిత్య అకాడమి బాల సాహిత్య పురస్కార గ్రహీత డా. పత్తిపాక మోహన్ అధ్యక్షత వహించగా, ప్రముఖ బాల సాహితీవేత్త, బాలబాట పిల్లల పత్రిక సంపాదకులు స్వరాజ్యం వెంకటరమణమ్మ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. ప్రముఖ చలనచిత్ర నటులు, సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత డా. భూపాల్, ఉస్మానియా విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆ.ఎస్. రఘు విశిష్ట అతిథులుగా, హాజరయ్యారు.తన బాల్యాన్ని చేతికి ఇచ్చిందని కీలుగుర్రం 15 ఏళ్ళ గోపిని చూపుతుందని కవి గోపి పేర్కొన్నారు.

## బహిరంగ సభకు తరలిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన వైఫల్యం పై 6 అబద్ధాలు, 66 మోసాల తో సాగుతున్న రాష్ట్ర పాలనను నిరసిస్తూ బిజెపి తలపెట్టిన బహిరంగ సభకు హయత్ నగర్ డివిజన్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి భారీ సంఖ్యలో బైక్ ర్యాలీతో వెల్లారు. ఈ యొక్క బైక్ ర్యాలీలో మల్కాజ్గిరి పార్లిమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప భాతీయ జనతా పార్టీ వివిధ మోర్చాలా సభ్యులు, భారీ సంఖ్య లో సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## చంద్రబాబు, పవన్‌లు రాజ్యాంగాన్ని నమ్మితే, ఎస్సి వర్గీకరణ,ఊసు ఎత్తకండి : దళిత బహుజన పార్టీ



హైదరాబాద్/మేజర్ న్యూస్ : రాజ్యాంగం ద్వారా అధికారం లోకి వొచ్చిన చంద్రబాబు, పవన్కళ్యాణ్ లు ఎస్సి వర్గీకరణ జోలికి రాకుండవుంటే,మరో సారి అధికారంలోకి తీసుకొస్తామని, లేకపోతె ఈ ప్రభుత్వంకు ఇదే ఆఖరి రోజులని,దళిత బహుజన పార్టీ. జాతీయ అధ్యక్షులు. సుప్రీం కోర్ట్ న్యాయవాది. వడ్లమూరి కృష్ణ స్వరూప్ స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ. క్రిమిలేయర్ కు వ్యతిరేకంగా పోరాటం చేయకపోతే బానిసత్వం తప్పదు అన్నారు. ఈనెల 19న నిర్వహించే హలో మాల ఛలో అమరావతి పోరాట కార్యక్రమ పోస్టర్ ను పిఠాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద కృష్ణ స్వరూప్ ఆవిష్కరించారు. మున్సిపల్ కర్యాలయం లోని డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహనికి పూలమాల తో ఘనంగా నివాళులు అర్పించ్చారు.ఈ సందర్భంగా వడ్లమూరి మాట్లా డుతూ, టీడీపీ. జెనసేన,గ్రా, రాష్ట్ర సర్కార్ చేపట్టిన వర్గీకరణ. క్రిమిలేయర్ అమలు ను అడ్డు కోకపోతే,దళిత జాతులకు భవిశత్తు లేదని, బానిసత్వం తప్పదని గుర్తుచేశారు. మాల జాతి మొత్తం,ఈ19 న నిర్వహించే.ఆందోళన కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని పిలువు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ. పార్టీ కాకినాడ జిల్లా ఇంచార్జ్ రాజాల నాగేశ్వరావు. మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రామచందర్రావు. సిపిఐ జిల్లా నాయకులు సాక రామకృష్ణ. స్థానిక నాయకులు దడాల అజిత్. ఏలేటి విగ్నేశ్వరావు. కొల్లం. రవికుమార్. బోడపాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ భారీ బహిరంగ సభలో పాల్గొన్న సికింద్రాబాద్ బీజేపీ నాయకులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వ 6 గ్యారెంటీలు విఫలం, 66 మోసాలపై జరుగుతున్న బారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్రమంత్రి జేపీ నడ్డా కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడు బొల్ల సుమీత్ యాదవ్ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పద్మారావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు బొల్లా సుమీత్ యాదవ్ జన్మదిన వేడుకలలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఉపసభాపతి సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్, యువ నాయకుడు తీగుల్ల రామేశ్వర్ గౌడ్.

# స్వాతి ఆర్ట్ క్రియేషన్స్ 29 వా వార్షికోత్సవం




రవీంద్రభారతిలోటీవీ కళాకారులను ప్రోత్సహిస్తూ స్వాతి ఆర్టి క్రియేషన్స్ అధినేత కేవై గిరిరాజ్ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా 29 వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా. జరిగింది స్వాతి ఆర్ట్ క్రియేషన్స్ గోల్డెన్ స్క్రీన్ టీవీ అవార్డ్స ప్రధానోత్సవం విజయవతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి(కల్వకుర్తి) ,మాజీ డిజిపి గోపీనాథ్ రెడ్డి, తెలుగు టీవీ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగబాల డి సురేష్ కుమార్, ప్రముఖ నిర్మాత బి ఎస్ రెడ్డి ,హైకోర్టు న్యాయవాది ఎం వెంకటేశ్వరి, డా. నాగులవల్లి పద్మిని, శత చిత్ర నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ , స్వాతి ఆర్ట్ క్రియేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కే వై గిరిరాజు, టీవీ స్టిల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ చిలంకుర్తి శేషు మరియు ముఖ్య అతిథులు చేత జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు తదుపరి కళాకారుల చేత నాట్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం, తదుపరి టీవీ కళాకారులకు ప్రతి ఆర్టి క్రియేషన్స్ గోల్డెన్ స్క్రీన్ టీవీ అవార్డ్స ప్రధానోత్సవం నిర్వహించడం జరిగింది, తదుపరి ఈ కార్యక్రమంలో వికలాంగులకు ఒక్కొక్కరికి 5000 రూపాయలు చొప్పున 11 మందికి సహాయం చేయడం జరిగింది తదుపరి విచ్చేసిన ముఖ్య అతిథులు కే వై గిరిరాజు ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించి అందరికీ సహాయం చేయడం శుభపరిణామని కొనియాడారు గిరిరాజుని ఆదర్శంగా తీసుకుని సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలు కళాకారు లని ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించాలని చేసిన ప్రముఖలు అందరూ ప్రశంసించారు..చివరకు కే వై గిరిరాజు మాట్లాడుతూ వచ్చే సంవత్సరం 30 సంవత్సరాలు వేడుకలను మరింత ఘనంగా మెగా వేడుకగా నిర్వహిస్తామని చెప్పి తెలియజేశారు. **:ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్**

## మధుర గానం..




గాయనీ గాయకులు అఖిల, రామలక్ష్మి వెంకట్ రావు రవిమన్యు మధురంగా పాటలు పాడారు.మాయా బజారు సినిమాలోని పాటలను సింగర్స్ పాడారు . రవిమన్యు పద్యాలను మధురంగా ఆలాపించారు.బాలలు చేసిన నాట్యాలు అలారించాయి. సుధామయి యాంకరింగ్ బావుంది.గాయణీమణుల చిత్ర పటాలను రవిమన్యు చిత్రించి బహుకరించారు.ఈ కార్య క్రమం త్యాగరాయ గానసభలో జరిగింది.సుస్వర సుగుణ కళా భారతి ఈ కార్య క్రమాన్ని నిర్వహించింది.: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## లష్కర్ జిల్లా ఏర్పాటుకు సహకరించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతిపత్రాన్ని అందించిన లష్కర్ జిల్లా సమితి అధ్యక్షుడు పవన్ కుమార్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: లష్కర్ జిల్లా ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ కమిటీ సభ్యులు శనివారం కేంద్రమంత్రివర్యులు కిషన్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి సికింద్రాబాద్ పార్లమెంట్పరిధిని జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతున్న విషయాన్ని ఆయనకు సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ వివరించారు. ఈ పార్లమెంట్ లో అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు కూడా విజ్ఞాపన పత్రాలు సమర్పించామని, వారు ముఖ్యమంత్రికి లేఖలు రాసారని వివరించారు. బీజేప ఈపార్టీ కూడా పార్టీ పరంగా మహంకాళి జిల్లాను ఏర్పాటు చేసిన విషయాన్ని పవన్‌కుమార్ గౌడ్ కిషన్ రెడ్డికి వివరించారు. ఈ పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న మీరు కూడా ముఖ్యమంత్రి కి లేఖ రాయాలని కోరడంతో సానుకూలంగా స్పందిం చారు. లష్కర్ జిల్లా ఏర్పాటు విషయంలో గత పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో తనకు విజ్ఞాపన అందించిన విషయాన్ని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి కమిటీ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవి ప్రసాద్ గౌడ్, కమిటీ సభ్యులు బాలరాజ్ యాదవ్, జగదీష్ గౌడ్, శైలేందర్, అజీజ్‌లు పాల్గొన్నారు.

## గవర్నర్‌ను కలిసిన శ్యాంసుందర్ లోహియా



చార్మినార్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను నటరాజ్ అయిల్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత శ్యామ్ సుందర్ లోహియాను కలిశారు. ఈ సందర్బంగా గవర్నర్ కు శ్యాం సుదర లోహియా శుభా కాంక్షలు తెలియజేశారు. మర్యాదపూర్వకంగా సాగిన ఈ బేటీలో గవర్నర్ తో శ్యామ సుందర్ లోహియా ఇష్టాగోష్టిగా ముచ్చటించారు.

## అల్వాల్ సర్కిల్ వెంకటాపురం గురు స్వామి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 18వ మహాపడిపూజ



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్, వెంకటావురం లో గురు స్వామి శ్రీనివాస్ ఆధ్వర్యంలోమహా పడి వూజా కార్యక్రమం నిర్వహించారు. శనివారం నిర్వహించిన 18 వ పడివూజాకార్యక్రమం లో స్వాముల అయ్యప్ప నామ స్మరణతో వెంకటావురం ప్రాంతమంతా మారుమరోగింది. కన్నుల పందువుగా నిర్వహించిన కార్యక్రమం లో శ్రీ గణపతి, కుమారస్వామి, అయ్యప్ప స్వామి కి పలు రకాలా వూజాధికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలాధారణ చేసిన స్వాములు స్వామి వారి భజనలో పరవశించారు.అనంతరం స్వాములకు భిక్ష ను అందించారు. ఐ కార్యక్రమానికి మాకాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజా శేఖర్ రెడ్డి, ఆల్వాల్ కార్పొరేటర్ చింతల విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి, ఏం. బి. సి. మాజీ ఛైర్మెన్ నందికంటి శ్రీధర్, మాజీ కౌన్సిలర్ డోలి రమేష్, శరణ్ గిరి, పెద్ద ఎత్తున అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.






హెచ్ఎండిఏ లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు వేడుకల సందర్భంగా మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజు అహ్మద్ ఐఏఎస్, మెట్రోపాలిటన్ జాయింట్ కమిషనర్ కోట శ్రీవత్స ఐఏఎస్, లా చేతుల మీదుగా హెచ్ఓడీలకు కుండి మొక్కలను, మగ్స్ , హ్యాండ్ బుక్స్ పంపిణీ చేశారు. (హైదరాబాద్ మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి)

# కులం పేరుతో దూషించిన షాద్ నగర్ ఎమ్మెల్యేపై ఆల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు




## వెంటనే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలన్న వెలమ సామాజికవర్గం

ఆల్వాల్, మేజర్ న్యూస్ : కులం పేరుతో వెలమల మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడిన షాద్ నగర్ ఎమ్మెల్యే పై చట్టపరమైన చర్యలు తీసుకుని, వెంటనే అరెస్టు చేయాలని అల్వాల్ వెలమ సంఘం నాయకులు ఆల్వాల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. శనివారం అల్వాల్ లో ర్యాలి నిర్వహించిన వెలుమ సంఘం నాయకులు బతుకమ్మ పార్క్ నుండి అల్వాల్ పోలీస్టేషన్ వరకు ర్యాలీగా వచ్చి సీఐ కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఒక కులాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేయడం పట్ల అతనిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తమ మనోభావాలను కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకునేవరకు నిరసనలను తెలియజేస్తామని వెలుమలు హెచ్చరించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా వెలమ సంఘం ఉపాధ్యక్షులు తాండ్ర శ్రీనివాస్ రావు, ఈసి మెంబర్ అల్లాడి రాజేందర్ రావు, సందీప్ రావు, సంజీవ్ రావు, అల్వాల్ వెలమ నాయకులు వికాస్ రావు, బావురావు, పూర్ణచందర్ రావు, విష్ణు రావు, ఆనంద్ రావు, రాకేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహణకు ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల ముగింపు వేడుకలను డిసెంబర్ 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వేడుకలలో ప్రజలు కూడా పాలు పంచుకుని సంబరాలు జరుపుకునే విధంగా కార్యక్రమాల రూపకల్పన చేశారు. ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్, హెచ్‌ఎండిఏ గ్రౌండ్స్ వేదికగా పలు సంగీత, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రముఖ సంగీత కళాకారులు వందేమాతరం శ్రీనివాస్, రాహుల్ సిప్లిగంజ్, తమన్‌ల సంగీత కచేరీలు ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయి. సందర్శకుల కోసం సాంస్కృతిక, ఫుడ్, హస్తకళల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ మార్గ్ వద్ద బాణసంచా ప్రదర్శన, ట్యాంక్‌బండ్ వద్ద డ్రోన్ షో, భారత వాయుదళం చే ఎయిర్ షో ఆహూతులను ఆకట్టుకోనున్నాయి. పూర్తి కార్యక్రమాలు వివరాలు 7వ తే దీన 1. సాంస్కృతిక కార్యక్రమాలు నెక్లెస్ రోడ్‌లో 5 నుండి 9 వరకు 2. సంగీత కచేరీ–వందేమాతరం శ్రీనివాస్ నుండి 8.30 వరకు హెచ్‌ఎండిఏ గ్రౌండ్స్ ఐమాక్స్ 3. ఫుడ్ స్టాల్స్, హ్యాండీ క్రాఫ్ట్‌స్టాల్స్ కల్చరల్ స్టాల్స్ ఉదయం నుండి రాత్రి వరకు, నగరంలో వీధి దీపాల అలంకరణ (జిహెచ్‌ఎంసి ప్రాంతం) రాత్రి సమయంలో. 8వ తేదీన 1. భారత వాయుదళంచే ఎయిర్ షో రాత్రి సమయంలో 2. సంగీత కచేరీ–రాహుల్ సిప్లిగంజ్ సాయంత్రం 7 నుండి 8.30 వరకు హెచ్‌ఎండిఏ గ్రౌండ్స్ ఐమాక్స్.
3.సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం 5 నుండి రాత్రి 9 వరకు 3వేదికలు నెక్లెస్ రోడ్‌లో. 4. ఫుడ్ స్టాల్స్, హ్యాండీ క్రాఫ్ట్స్ స్టాల్స్, కల్చరల్ స్టాల్స్ ఉదయం నుండి రాత్రి వరకు. 5. నగరంలో వీధి దీపాల (జిహెచ్‌ఎంసి ప్రాంతం) రాత్రి సమయంలో అలంకరణ. 9వ తేదీన 1. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సచివాలయంలో సాయంత్రం 5 గంటలకు. 2. సచివాలయంలో ముఖ్యమంత్రిచే బహిరంగ సభ సాయంత్రం 5 గంటలకు. 3. సాయంత్రం 5.45 నుండి 6గంటల వరకు డ్రోన్ షో. 4. బాణసంచా సాయంత్రం 6.05 గంటల నుండి 6.20 వరకు. 5. ముఖ్యమంత్రి సాయంత్రం 6.10 గంటలకు కల్చరల్ వేదికకు చేరుకుంటారు. 6. సాయంత్రం 7 గంటల నుండి రాత్రి 8.30 వరకు ఎస్.తమన్‌చే సంగీత కచేరీ హెచ్‌ఎండిఏ గ్రౌండ్స్ ఐమాక్స్. 7. సాయంత్రం 5 నుండి 9 వరకు సాంస్కృతిక కార్యక్రమాలు. 8.ఫుడ్ స్టాల్స్, హ్యాండీ క్రాఫ్ట్ స్టాల్స్, కల్చరల్ స్టాల్స్ ఉదయం నుండి రాత్రి వరకు. 9. జిహెచ్‌ఎంసి ప్రాంతంలో రాత్రి సమయంలో నగరంలో వీధి దీపాల అలంకరణ కార్యక్రమాలు ఉంటాయి.

# కాలనీలలో రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

## కార్పొరేటర్ శ్రవణ్ కుమార్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాలనీలలో దెబ్బ తిన్న రోడ్ల నిర్మాణ పనులపై దృష్టి సారించినట్లు మల్కాజిగిరి డివిజన్ కార్పొరే టర్ శ్రవణ్ కుమార్ తెలిపారు. శనివారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భజరంగ్ స్టోర్స్ వద్ద 13 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు పనులకు ఆయన భూమి పూజ చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఈ కాలనీలో గతంలో నాలా పనులు చేపట్టామన్నారు. భజరంగ్ స్టోర్స్ చౌరస్తా నుండి సరికొండ నర్సింహా రెడ్డి గార్డెన్స్ వైపు వెళ్లే మార్గంలోని రోడ్డును రిస్టోర్ చేయడానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఇందు లో భాగంగానే నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి నట్లు చెప్పారు. రోడ్ల నిర్మాణ పనులలో నాణ్యత పాటిస్తూ, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అదే విధంగా ఈ సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రోడ్డు ట్రాఫిక్ మళ్ళించడానికి బారీ క్యాడ్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. అవసరమైన చోట ట్రాఫిక్ పోలీసుల సహ కారం తీసుకోవాలని కార్పొరేటర్, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్, రమేష్, ప్రభుగుప్త, శ్రీకాంత్ గుప్తా, రాజేష్, లీలావతి, పుల్లారావు, రవీందర్,స్వాతి, ఆనంద్, రవి, మురళీగౌడ్, నాగయ్య, మహేందర్, జోగు వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నెక్లెస్ రోడ్డులో ఫుడ్ స్టాళ్ళను ప్రారంభించిన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజా పాలన–విజయోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం నెక్లెస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాళ్ళను రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి,జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, హర్కర వేణుగోపాల్,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, బల్దియా మేయర్ గద్వాల విజయలక్ష్మి,మున్సిపల్ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్,జి.ఏ.డి. కార్యదర్శి రఘునందన్,జి.ఏ.డి. ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్‌రావు, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ హరీష్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు. ఈ సలందర్భంగా ప్రముఖ గాయకులు వందేమాతరం శ్రీనివాస్ బృందంచే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు సభికులందరిని ఎంతో ఆకట్టుకుంది.

# నిందితురాళ్ళనుంచి 20 తులాల బంగారు అభరణాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వార్డ్‌రోబ్ లాకర్‌లోనున్న బంగారు అభరణాలను తస్కరించుకుని తప్పించుకున్న ఇద్దరు మహిళా నిందితురాళ్ళను ఆసిఫ్‌నగర్ పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహారించి,వారిని అరెస్టుచేసి,వారివద్దనుంచి 20 తులాల బంగారు అభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి.చంద్రమోహన్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.....ఖమ్మం ప్రాంతానికి చెందిన బందరుపల్లి వైష్ణవి (23),కృష్ణ జిల్లా కంచికాచర్ల ప్రాంతానికి చెందిన ముత్యాల విజయకుమారి (41)వీరిద్దరు తల్లి,బిడ్డలుకల్సి బాధితుడి ఇంట్లోగల వార్డ్‌రోబ్ లాకర్‌లో భద్రపరిచిన 20 తులాల బంగారు అభరణాలు వీరిద్దరి కళ్ళలో పడడంతో, ఒక్కసారిగా వారిలో దురాశ పెరిగిపోయి, వాటిని ఏట్టి పరిస్థితుల్లోను తస్కరించాలని తగిన పథకాన్ని రూపొందించారు. తల్లి,కూతురులు ఓ పథకం ప్రకారం లాకర్‌లోనున్న బంగారు అభరణాలను తస్కరించి, పరారీ అయ్యారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన ఆసిఫ్‌నగర్ పోలీసులు రంగంలోకి దిగి, నిందితులను పట్టుకోడానికి ఏకంగా మూడు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి,వారి ఆచూకికోసం బస్టాండ్,రైల్వే స్టేషన్లన్ని గాలించిన,వారి జాడ కాన రాలేదు.ఇమ్లీబన్ బస్ స్టేషన్‌లో విజయవాడకు బయలుదేరేందుకు బస్సులో ఏక్కి కూర్చొన్న ఇద్దరు నిందితులను తమ పోలీసులు అరెస్టుచేసి, వారివద్దనుంచి 20 తులాల బంగారు అభరణాలను స్వాధీనం చేసుకుని, వారిద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు డి.సి.పి. తెలిపారు. రికవరి చేసిన బంగారు అభరణాలను బాధితురాలికి అందజేసినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో అదనపు జోన్ డి.సి.పి.ఆష్ఫాఖ్,ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి. కె. విజయ్ శ్రీనివాస్,ఆసిఫ్‌నగర్ డి.ఐ. పి. రఘునాధ్రరావు,ఎస్.ఐ. సి.హైమా, ఏ.ఎస్.ఐ. దయానంద్, పి.సి.లు వై. బాల ప్రసాద్, సి. శివకుమార్,బి. సంతోష్‌కుమార్,మహిళా పోలీసులు ఎస్. వైస్‌లేషిత,హలీమా బేగంలు పాల్గొన్నారు.

# ఎల్వీపీఈఐ, ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ఈహెచ్‌ఏసీ సమావేశం



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్(ఎల్వీపీఈఐ), ఫెర్నాండెజ్ ఫౌండేషన్ సంస్థలు ఎనిమిదో ఈక్విటబుల్ హెల్త్కేర్ యాక్సెస్ కన్సార్టియం(ఈహెచ్‌ఏసీ) సభ్యుల సమావేశాన్ని డిసెంబర్ 6, 7వ తేదీల్లో నగరంలోని ఎల్వీపీఈఐ క్యాంపస్లో నిర్వహించినట్లు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ చైర్ డాక్టర్ ప్రశాంత్ గార్గ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 6న ప్రారంభమైన ఈ సమావేశానికి ఎల్వీపీఈఐ, ఫెర్నాండెజ్ ఫౌండేషన్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, ఐఐఎం ఉదయపూర్ సెంటర్ ఫర్ హెల్త్ కేర్, సెయింట్ జాన్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, అరవింద్ ఐ కేర్ సిస్టమ్ వంటి సంస్థల నుంచి చాలా మంది హాజరయ్యారని తెలిపారు. ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్పర్సన్, ఎండీ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్, ఈహెచ్‌ఏసీ చైర్పర్సన్ ప్రొఫెసర్ డీవీఆర్ శేషాద్రి మాట్లాడుతూ అందరికీ సమానమైన ఆరోగ్య సంరక్షణను అందించడానికి కొత్త, మెరుగైన నమూనాలను అభివృాఎద్ధి చేయడం, అధ్యయనం చేయడం, ప్రోత్సహించడం దీని ఉద్దేశ్యం అని అన్నారు

# హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ రౌడీలకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి. కె. విజయ్ శ్రీనివాస్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లుగా నమోదు అయిన రౌడీషీటర్లను శనివారం ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి. కె. విజయ్ శ్రీనివాస్ హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పి.ఎస్.లో రౌడీషీటర్లుగా నమోదు అయిన వారందరిని పిలిచి,వారికి తగిన కౌన్సిలింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు ఏమాత్రం సంఘ వ్యతిరేక కార్యకలాపాల్లో ఏమాత్రం భాగస్వామ్యం కారాదని,క్రిమినల్ కార్యకలాపాలకు పాల్పడితే, సహించేదిలేదని,రౌడీషీటర్లందరు తమ ప్రవర్తనను పూర్తిగా మార్చుకుని, సత్ ప్రవర్తనతో మెలిగి,సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని, అలా కాకుండా తిరిగి నేరాలకు పాల్పడితే,వారు ఏంతటి వారైనా వదిలిపెట్టేదిలేదని ఆయన హెచ్చరించారు. ఈ కౌన్సిలింగ్‌లో హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, డి.ఐ.పలువురు ఎస్.ఐ.లు,ఏ.ఎస్.ఐ.లు,పోలీసులు పాల్గొన్నారు.

# గోమాత గానామృతం సీడీ ఆవిష్కరణ




ముషీరాబాద్,/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : గోమాత గానామృతం పాటల సీడీని శ్రీభారతి ఫౌండేషన్ రవీంద్రభారతిలో ఆవిష్కరించింది. ఈ కార్యక్రమంలో చింతలపాటి సుఏవ్, కొలిశెట్టి శివకుమార్, డా.ఓలేటి పార్వతీశం, రాజమౌళిగుప్త, కుప్పా శ్రీనివాసప్రసాద్, డా.చంద్రశేఖర్, వాస్తుశర్మ, రావుల వెంకటేశ్వరరావు, జమలాపురం రాధాకృష్ణ, యస్పీ శ్రీనివాస్ ,డా,నిట్టల గోపాలకృష్ణ పాల్గొన్నారు.

## ఈనెల 9వ తేదిన బస్తీ దవాఖానాల్లో తాత్కలిక–కాంట్రాక్టు పద్ధతిలో మెడికల్ ఆఫీసర్ల నియామకం–డా.జె. వెంకటి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ జిల్లాలోగల బస్తీ దవాఖానాల్లో తాత్కలిక,కాంట్రాక్టు పద్ధతిలో మెడికల్ ఆఫీసర్ల నియామకంకోసం ఎం.బి.బి.ఎస్. ,డిగ్రీతో తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్‌లో నమోదయిన,అర్హతగల అభ్యర్థులు ఈనెల 9వ తేదిన ఉదయం 10.30 గంటలనుంచి మధ్యాహ్నం 1.00 గంటలవరకు "వాక్ ఇన్ ఇంటర్వ్యూ"ను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె. వెంకటి ఓ ప్రకటనలో తెలిపారు. వాక్ ఇన్ ఇంటర్వ్యూకు వచ్చేవారు సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్‌లోగల హరిహర కళాభవన్ ప్రాంగణం జి.హెచ్.ఎం.సి. భవనం 4వ అంతస్థులోగల డి.ఎం.అండ్ హెచ్.ఓ. కార్యాలయంకు హాజరు కావాలని ఆయన కోరారు. దరఖాస్తు ఫారం,ఇతర వివరాలకు జిల్లా అధికారిక వెబ్‌సైట్‌నందు పొందగలరని డా. జె. వెంకటి కోరారు.